Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

సోమవారం, 3 ఫిబ్రవరి, 2025



## ఆత్మహత్యల తెలంగాణగా మార్చారు

**రియల్ ఎస్టేట్‌ను కుదేలు చేశారు.. ఇది ప్రజలను వేధించే పాలన**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



హైదరాబాద్, ఫిబ్రవరి 2 (విజయక్రాంతి): ఆకలి చావులు, ఆత్మహత్యల తెలంగాణను పదేళ్ల పాలనతో కేసీఆర్ దేశానికే అన్నపూర్ణగా నిలబెట్టారని.. ఏడాది కాంగ్రెస్ పాలన లో ఆత్మహత్యల తెలంగాణగా మార్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో తెలంగాణ రియల్ ఎస్టేట్‌ను కుదేలు చేశారని ఎక్స్ వేదికగా తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెట్టిన పెట్టుబడులు రాక, మిత్తి కూడా ఎల్లక ఉసు రు తీసుకుంటున్నారన్నారు. ఏడాది పాలనలో సాగునీళ్లు లేక, కరెంట్ రాక, పంటలు కొనుగోలు చేయక, రైతుభరోసా లేక, రుణమాఫీ గాక అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి తీసుకొచ్చారని విమర్శించారు.



# బీసీలు 46.25%

**ముస్లిం మైనారిటీ బీసీలు 10.08 శాతం**

**మొత్తం బీసీలు 56.33 శాతం**

**కులగణనలో పాల్గొన్న వారు 96.9 శాతం**

**సర్వేలో పాల్గొనని జనాభా 3.1 శాతం**

**రాష్ట్రంలో తేలిన బీసీల లెక్క**

**వెయ్యి పేజీలతో బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక**

**హైదరాబాద్, ఫిబ్రవరి 2:** రాష్ట్రంలో బీసీల లెక్క తేలింది. తెలంగాణలో బీసీలు 46.25 శాతం మంది ఉన్నట్టు కులగణన సర్వే తేల్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా కులగణన సర్వే చేపట్టింది. దాదాపు వెయ్యి పేజీలతో కూడిన నివేదికను నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేతృత్వం లోని క్యాబినెట్ సబ్ కమిటీకి డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బీ వెంకటే శ్వరరావు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా సర్వే నివేదికపై దాదాపు గంటన్నరకుపైగా సబ్ కమిటీ చర్చించింది. నివేదికలోని కీలక అంశాలను మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.

### సర్వేలో 1.12 కోట్ల కుటుంబాలు

3.54 కోట్ల మందిని ప్రణాళిక శాఖ సర్వే చేసింది. ఇందులో వెనుకబడిన వర్గాలు (బీసీ) మొత్తం 1.64 కోట్ల మంది ఉన్నట్టు తేలింది. రాష్ట్రంలో మొత్తం 1,15,71,457 కుటుంబాలు ఉండగా.. 1,12,15,134 కుటుంబాలు సర్వేలో పాల్గొన్నాయి. వివిధ కారణాలతో 16 లక్షల మంది సర్వేలో పాల్గొనలేదు. రాష్ట్రంలో మొత్తం 96.9 శాతం మంది సర్వేలో పాల్గొన్నారు. రకరకాల కారణాలతో 3.1 శాతం మంది సర్వేలో పాల్గొనలేదు. 1.03 లక్షల ఇండ్లకు తలుపులు వేసి ఉన్నాయి. 1.68 లక్షల కుటుంబాలు మొదట్లో సర్వేలో పాల్గొనడానికి సంకోచించాయి. 84,137 ఇండ్లు నివాసేతరంగా ఉన్నట్టు సర్వేలో గుర్తించారు.

### 36 రోజుల్లో డాటా ఎంట్రీ పూర్తి

94,863 మంది ఎన్యూమరేటర్లు, 9,628 మంది సూపర్వ్యుజర్లతో ఈ సర్వేను 50 రోజుల్లో పూర్తి చేశారు. రాష్ట్రాన్ని 94,261 బ్లాక్‌లుగా విభజించారు. రోజుకు ఒక్కో ఎన్యూమరేటర్ 8 నుంచి 10 ఇండ్లను సర్వే చేశారు. సర్వే పత్రాలను ఆన్‌లైన్ చేయడానికి 76,000 డాటా ఎంట్రీ ఆపరేటర్లను ప్రణాళిక శాఖ నియమించుకున్నది. 36 రోజుల్లో ఈ సమాచారాన్ని డిజిటలైజ్ చేసింది. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సహకారంతో సర్వే పత్రాలను డిజిటలైజ్ చేసింది.

**సర్వేలో పాల్గొన్న జనాభా**

| లింగం | జనాభా | శాతం |
|---|---|---|
| పురుషులు | 1,79,21,183 | 50.51% |
| మహిళలు | 1,75,42,597 | 49.45% |
| ఇతరులు | 13,774 | 0.04% |
| మొత్తం | 3,54,77,554 | |

# నిన్నటి దాకా ఒక లెక్క.. ఇప్పుడొక లెక్క!

## మర్యాదగా బీసీల కుర్చీ ఖాళీ చేయాలి

## రెడ్డి వెలమలపై తీన్మార్ మల్లన్న ఫైర్

**ఉమ్మడి వరంగల్ జిల్లా, వాయిస్ టుడే:** రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రంలో బీసీలు 2 కోట్లమంది వున్నారు, బీసీలు మా ఉచ్చ తాగుతున్నారు అని ఒక వర్గానికి చెందిన వ్యక్తి అన్న మాటకు తీవ్రస్థాయిలో ఫైర్ అయిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ బీసీల నుండి ప్రభుత్వానికి ఏడాదికి లక్షా ఇరవై వేల సంపద వస్తుంటే కనీసం మూడు శాతం జనం లేని కులాలవారు "మా సొమ్ము తింటూ మమ్మల్నే ఉచ్చ తాగమని అవమానిస్తారా.. మీరే మా బీసీల ఉచ్చ తాగుతున్నారని" బదులిచ్చారు. ఆదివారం హనుమకొండ ఆర్ట్స్ కాలేజీలో బీసీ రాజకీయ యుద్ధభేరి సభలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ రెడ్డి వెలమలపై ఫైర్ అయ్యారు. బీసీల లెక్క చెప్పడానికి మీకు 90 ఏళ్ళు పట్టింది... వాళ్ళ లెక్క తేల్చడానికి 4 ఏళ్ళు చాలు అని అన్నారు. రాష్ట్రంలో రెడ్ల సంఖ్య, వెలమల సంఖ్య ఎంతో చెప్పాలని డిమాండ్ చేశారు. 60 మంది ఎమ్మెల్యేలు వాళ్ళు ఉండి బీసీలకు ఏం న్యాయం చేసారు? ఏం చేస్తారనీ అని ప్రశ్నించారు. నిన్నటిదాక ఒక లెక్క... ఇవాల్టి నుండి ఇక మా లెక్క...నేను ఖడ్గం పట్టుకొని ఉన్నా.. మర్యాదగా బీసీల కుర్చీ ఖాళీ చేయాలి.. మావాళ్ళు కుర్చీ ఎక్కడానికి రెడీ గా ఉన్నారని అన్నారు. రెడ్లు,వెలమలు అసలు తెలంగాణ వాళ్లే కాదు అని విమర్శించారు. ఒకప్పటి తహసీల్దార్ ఆఫీసులే ఇప్పటి ఘడీలు అని గుర్తుచేశారు. ఈ సభ ద్వారా రెడ్లకు, వెలమలకు విడాకులే. ...మీ సోపతి ఇక చాలు అని మల్లన్న అన్నారు. మాకు మీ బీసీల ఓట్లు వద్దు అని మీకు దమ్ముంటే చెప్పాలన్నారు. తల్లి పాలు తాగిన బీసీ బిడ్డ ఎవరైనా బీసీ కే ఓటు వేయాలని.. బీ ఫామ్‌లకు - మిగతా 2వ పేజీలో





# హైడ్రాను ఎత్తివేయాల్సిందే

- కాంగ్రెస్ పాలనలో రియల్ ఎస్టేట్ కుదేలు
- అప్పులపాలై బిల్డర్ల ఆత్మహత్యలు
- బిల్డర్ వేణుగోపాల్‌రెడ్డిది పరోక్షంగా ప్రభుత్వ హత్యే
- మాజీమంత్రి హరీశ్‌రావు
- మృతుడి కుటుంబానికి పరామర్శ

**హైదరాబాద్, ఫిబ్రవరి 2:** కాంగ్రెస్ 13 నెలల పాలనలో రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా పడిపోయిందని బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి హరీష్‌రావు ఆరోపించారు. హైడ్రా భయం తో అపార్ట్‌మెంట్లు అమ్ముడుపోక..బ్యాంకర్లు లోన్లు ఇవ్వక బిల్డర్లు నష్టాలపాలై ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని విమర్శించారు. హైడ్రాను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న బిల్డర్ వేణుగోపాల్‌రెడ్డి నివాసంలో ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం హరీశ్‌రావు, ఎమ్మెల్యే వివేకానందగౌడ్, ఇతర నాయకులు పరామర్శించారు. వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్యకు కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. రియల్ ఎస్టేట్‌లో నష్టాల వల్లే వేణుగోపాల్‌రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు వెల్లడించారు. అనం తరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య ఓ రకంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. మృతుడి భార్య చెప్పిన వివరాల మేరకు ఏ బ్యాంకుకు వెళ్లి లోన్ కోసం ప్రయత్నించినా బ్యాంకర్లు "నీవు బిల్డర్‌వు.. నీకు లోను ఇవ్వం.. "అని చెప్పారని, దీంతో భార్య పేరు మీద లోన్ కోసం ప్రయత్నించినప్పటికీ కో అప్లికెంట్‌గా భర్త బిల్డర్ కావడంతో లోన్ ఇవ్వమని బ్యాంకర్లు చెప్పారని - మిగతా 2వ పేజీలో

# కేంద్రంపై యుద్ధమే

**రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో కిషన్‌రెడ్డి, బండి విఫలం**

**ఎన్డీయేతర రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం వివక్ష.. నిధుల కోసం శాంతియుత పోరాటం**

**పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్.. నేడు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 2:** తెలంగాణపై కేంద్రం వైఖ రికి నిరసనగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం సాక్షిగా బీజేపీపై యుద్ధం ప్రకటిస్తున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహే శ్‌కుమార్‌గౌడ్ అన్నారు. తెలంగాణ సం క్షేమం, అభివృద్ధి కోసం రాజకీయాలను పక్కన పెట్టి బీఆర్ఎస్‌తో సహా మిగతా పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణపై కేంద్రం కక్ష పూరిత వైఖరికి నిరసనగా కాంగ్రెస్ చేపట్టే కార్యక్రమా లకు బీఆర్ఎస్‌తో సహా తెలంగాణ వాదు లు ముం దుకు రావాలన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగింద ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ వద్ద పార్టీ కేడర్‌తో కలిసి ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహే ష్‌కుమార్‌గౌడ్ మాట్లాడారు. 'తెలంగాణ నుంచి ప్రాతి నిథ్యం వహిస్తున్న ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కి రాష్ట్ర అభివృద్ధి పట్టదా? రాష్ట్రం పట్ల ప్రేమ ఉంటే బండి సంజయ్, కిషన్ రెడ్డి తమ పదవులకు రాజీనామా చేయాలి. తెలంగాణ కోసం సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు ఒం టరి పోరాటం చేస్తున్నారు. - తెలుంగింటి కోడలు నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ సమగ్ర అభివృద్ధికి కాకుండా కేవలం రాజకీయ ప్రయోజనాలకే కేటాయించినట్టుగా ఉంది. తెలంగాణ సహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై బీజేపీ చూపిస్తున్న వివక్ష, రాజకీయ కక్ష కు బడ్జెట్ కేటాయింపులే నిదర్శనం. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు ఉంటే కేంద్రం తెలంగాణకు గాడిదగుడ్డు ఇచ్చింది. "దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్" అనే తెలుగు గేయం వినిపించి తెలుగువారి ఆకాంక్షలకు, తెలుగునేల అభివృద్ధికి మొండిచేయి చూపించారు. - బడ్జెట్ కేటాయింపులు ఢిల్లీ, బీహార్ ఎన్నికల కోసమే అన్నట్లుగా ఉంది. రాజకీయ అవసరాల కోసం బీజేపీ కేంద్ర బడ్జెట్‌ను ఉపయోగించుకుంటూ రాష్ట్రాలను విడదీస్తూ జాతి సమగ్రతను పక్కన పెట్టింది. దేశ జీడీపీలో 5.1 శాతం వాటా ఉన్న తెలంగాణకు 2.10 శాతమే తిరిగి వస్తోంది - మిగతా 2వ పేజీలో

# 15 లోపే పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్

## కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలి

**కాంగ్రెస్ అధికారంలో ఉంది కదా.. అని హద్దు మీరొద్దు**

**పార్టీ నష్టపోయే పరిస్థితులు తీసుకురావొద్దు: పొంగులేటి**



**వైరా, ఫిబ్రవరి 2:** పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ఈనెల 15లోపే రానున్నదని, కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా వైరా మండ లం విప్పలమడకలో ఆదివారం పార్టీ కార్యకర్తలతో ఆయన మాట్లా డారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచే యాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంది కాదా అని హద్దు మీరొద్దని హెచ్చరించారు. ఇష్టాను సారం వ్యవహరిస్తే పార్టీ నష్టపోతుందని అభిప్రాయ పడ్డారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో జాగ్రత్తగా వహించాలని, అర్హులందరికీ ఇండ్లు అందేలా చూడాలన్నారు. మంత్రి అనంతరం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు కాల్‌చేసి రైతుల వద్ద మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదేశించారు. సమావేశంలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ తది తరులు పాల్గొన్నారు.

# చర్చకు సిద్ధమా?

- అద్భుతమైన బడ్జెట్‌పై విమర్శలా..
- కళ్లున్న కబోదులుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు
- బీజేపీ నేత, రాజ్యసభసభ్యుడు కే లక్ష్మణ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 2:** కరోనా లాంటి గడ్డు పరిస్థితి తర్వాత కఠినమైన నిర్ణయాలు తీసుకుని దేశ ఆర్థిక వ్యవస్థను ప్రధాని మోదీ గాడి న పెట్టారని బీజేపీ ఎంపీ డా. కే లక్ష్మణ్ స్పష్టం చేశారు. బడ్జెట్‌పై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
సోమవారం, 3 ఫిబ్రవరి, 2025

# చర్చకు సిద్ధమా?

(మొదటి పేజీ తరువాయి)

పాలనలో ఏం చేశారో.. తమ పాలనలో ఏం చేశా మో అనే అంశంపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.. తెలంగాణలో చర్లపల్లి వంటి అధునాతన రైల్వే టెర్మినల్ నిర్మిస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఆర్ఆర్ఆర్‌కు కేంద్రమే నిధులు ఇస్తోందని, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని మోదీ సర్కారే నిర్మిస్తోందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు లాభం చేకూర్చేలా ఉన్న బడ్జెట్‌పై విమర్శలు చేయడం తగదన్నారు. అద్భుతమైన బడ్జెట్ ప్రవేశపె ట్టినా ప్రతిపక్షాలు కళ్లు లేని కబోదులుగా మారి విమర్శలు చేస్తున్నాయని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాకే మెదక్‌కు రైలు వచ్చిందన్నారు.

# కేంద్రంపై యుద్ధమే

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ నుంచి జీఎస్టీ, ఇతర పన్నుల రూపంలో సుమారు రూ. లక్ష కోట్లు వసూలు చేస్తున్న కేంద్రం.. కనీసం రూ.40 వేల కోట్లు తిరిగి ఇవ్వకపోవడం బాధాకరం. బడ్జెట్‌లో విభజన చట్టం హామీలు, మెట్రో రెండో దశకు నిధుల కేటాయింపుతో పాటు ఇతర వాటికి కేటాయిం పులు శూన్యం. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అని గొప్పలకు పోయే బీజేపీకి దేశంలో ఉన్న 140 కోట్ల ప్రజలు, వారి సమ స్యలు కనపడకపోవడం విడ్డూరం. 2025 -26 బడ్జెట్ కేటాయింపులు చూసి తెలం గాణ ప్రజలు బీజేపీని ఎప్పటికీ క్షమించరు. తెలంగాణ అభ్యున్నతి కోసం రాజకీ యాలకు అతీతంగా ప్రతి తెలంగాణ పౌరుడు ఏకతాటిపైకి రావాల్సిన అవ సరం ఉంది. కేంద్రం నిధులు ఇచ్చే వరకు శాంతియుతంగా పోరాటం చేస్తాం' అని మహే ష్‌కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. అంతేకాకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనపై విమర్శలు చేసే బీఆర్ఎస్, బీజేపీ నేతలు బడ్జెట్ కేటాయింపులపై ఏమని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కేంద్రం వైఖరికి నిరసనగా సోమవారం కూడా రాష్ట్ర వ్యాప్తంగా గల్లీ నుంచి పట్టణం వరకు జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రి, తెలంగాణ నుం చి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రుల దిష్టి బొమ్మలను దగ్ధం చేయాలని మహేష్‌కుమార్‌గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

### ఆయోధ్య అక్షింతలు తప్ప.. అభివృద్ధికి నిధులేవి : మంత్రి సీతక్క

నిధుల కేటాయింపులో తెలంగాణ కు కేంద్రం తీవ్ర నిర్లక్ష్యం చేసిందని రాష్ట్ర మంత్రి సీతక్క విమర్శించారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర మంత్రులకు అనే క వినతిపత్రాలు సమర్పించినా చివర కు మొండి చెయ్యే చూపారని మండిపడ్డా రు. బీజేపీ వాళ్ళు అయోధ్య నుంచి అక్షింతలు తెచ్చి పంచారే తప్ప రాష్ట్ర అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. అక్షింతలకు ఓట్లు వేయాలా? అభివృద్ధికి ఓటు వేలా యా? అనే విషయం ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎన్నికల బడ్జెట్‌గానే ఉందన్నారు. తెలంగాణపై బీజేపీకి ద్వేషముం దనే విషయం బడ్జెట్‌తో స్పష్టమైందన్నారు. మూడుసార్లు అధికారంలోకి వచ్చినప్పటికీ విభజన చట్టంలోని హామీలు నేర వేర్చ లేదన్నారు. ధర్నా కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌తోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీ లు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# హైడ్రాను ఎత్తివేయాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్‌రావు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కట్టిన అపార్ట్‌మెంట్ అమ్ముడుపోక..వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య చేసుకోవాల్సి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, చేనేతలు, ఆటో కార్మికులు, బిల్డర్లు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి కొనసాగుతోందని హరీశ్‌రావు ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రియల్ ఎస్టేట్ రంగం ఎంతో వృద్ధి చెందిందని, రియల్ ఎస్టేట్ రంగం నుంచి వచ్చాన ని చెప్పుకునే రేవంత్‌రెడ్డి బేషజాలకు పోకుం డా హైడ్రా వంటి సంస్థలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. వేణుగోపాల్‌రెడ్డి కట్టిన నిర్మాణాలు హైడ్రా పరిధిలో లేకపోయిన భయంతో విక్రయాలు జరుగలేదన్నారు. హైడ్రా, మూసీ పరిధిలో కూల్చివేతల నేపథ్యంలో నెలకొన్న ప్రతికూల ప్రచారంతో రియల్ ఎస్టేట్ రంగం పడిపోయిందని.. బిల్డర్లు నష్టపోయి వలస పోతున్నారన్నారు. వేణుగోపాల్‌రెడ్డి కుటుంబాన్ని ఆదుకుని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రేవంత్‌రెడ్డి చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని, జనతా గ్యారేజీగా పిలువబడే బీఆర్ఎస్ కార్యాలయానికి వచ్చి తమ కష్టాలు చెబితే పార్టీ అవసరమైన సహాయం అందిస్తుందని హరీశ్‌రావు భరోసా ఇచ్చారు.


# నిన్నటి దాకా ఒక లెక్క.. ఇప్పుడొక లెక్క!

(మొదటి పేజీ తరువాయి)

బీసీలకు జరుగుతున్న ఈ యుద్ధం లో రెడ్లకు దమ్మెంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలని సవాల్ విసిరారు. తెలంగాణ కు మేమే ఓనర్లం...ఇన్ని రోజులు కౌలుకు ఇచ్చామని ఇక మీరు తప్పుకోవాలని పేర్కొన్నారు. తెలంగాణ కు చివరి ఓసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే అని2028లో బీసీ వ్యక్తే ముఖ్యమంత్రి అవుతాడని మల్లన్న జోస్యం చెప్పారు. రిజర్వేషన్ రద్దు చేస్తారా...మీ ప్రభుత్వాన్ని రద్దు చేయాలా అని డిమాండ్ చేశారు. ఇకపై తెలంగాణ రాష్ట్ర జాతిపిత గా స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ సార్ గా మేము గుర్తిస్తున్నామని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలియజేశారు.

# అవినీతి 'ఆప్'ను ఊడ్చేయాలి

### ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 2:** అవినీతి ఊబిలో కూరుకుపోయిన ఆమ్ ఆద్మీ పార్టీని కూకటివేళ్లతో పెకిలించి వేయాల్సిన సమయం వచ్చిందని, ఆ పార్టీని ఎన్ని కల్లో ఊడ్చేయాలని కేంద్ర హోంశాఖ సహా య మంత్రి బండి సంజయ్ ఢిల్లీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం బీజేపీ తెలంగాణ కోశాధికారి బండారి శాంతికుమార్, పార్టీ ఢిల్లీ ప్రతినిధి నూనె బాలరాజుతో కలిసి ఈస్ట్ ఢిల్లీ, షాద్రా అసెంబ్లీ నియో జకవర్గాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆడంబరాలకు, అవినీతికి దూరంగా ఉంటూ పాలన చేస్తామని అధికారంలోకి వచ్చిన ఆప్ నేతలు విలాసవం తమైన జీవితాలను గడుపుతూ ప్రజాధనాన్ని దోచుకుతిన్నారని మండిపడ్డారు. ఢిల్లీ మద్యం స్కాం తెలంగాణకు విస్తరించిందని, ఈ స్కాం ఢిల్లీ ప్రజలు తలదించుకునేలా చేసిందన్నారు. ఎన్నికల్లో బీజేపీ బంపర్ మెజారిటీతో గెలిచి అధికారంలోకి రావడం తథ్యమన్నారు. బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేస్తామన్నారు.

# 50 రోజుల్లోనే కులగణన పూర్తి

- సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి చొరవతో వేగవంతం
- 3.70 కోట్ల జనాభా.. సర్వేలో పాల్గొన్న వారి సంఖ్య 3.54 కోట్ల మంది
- అతి తక్కువ ఖర్చు.. తక్కువ రోజుల్లో దేశంలోనే అతిపెద్ద సర్వే
- ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ సాకారం
- బీసీ కులగణన క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 2:** సామాజిక-, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో బీసీలకు రాజ్యాంగబద్ధంగా న్యాయం చేయాలన్న సంకల్పంతో రాష్ట్రప్రభుత్వం కేవలం 50 రోజుల్లో కులగణన పూర్తి చేసిందని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి, బీసీ కులగణన క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కొనియాడారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆదివారం బీసీ డెడికేటెడ్ కమిషన్ రూపొందించిన నివేదికపై చర్చించిన తర్వాత ఆయ న మంత్రులు సీతక్క, దామోదర రాజనర్సిం హ, పొన్నం ప్రభాకర్, ప్లానింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, రాష్ట్ర నోడల్ ఆఫీసర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ కులగణనపై ఇచ్చిన హామీని అమలు చేస్తున్నామని, ఇదొక చారిత్రక సందర్భమని అభివర్ణించారు. కులగణన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెడతామని స్పష్టం ంచేశారు. రాష్ట్రప్రభుత్వం కులగణన చేయాలని గతేడాది ఫిబ్రవరి 16న తీర్మానం చేసిందని, నవంబర్ 9న కులగణన ప్రారంభమైందని వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క చొరవతోనే సర్వే సత్వరం పూర్తయిందని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తం గా 3.70 కోట్ల జనాభాలో 3.54 కోట్ల మం ది సర్వేలో పాల్గొన్నట్లు వెల్లడించారు. దశాబ్దాలుగా కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కి స్తుందని, కానీ.. ఏనాడూ కులగణన చేపట్టలేదన్నారు. ఫలితంగా అన్నివర్గాలకు న్యాయం జరగడం లేదని అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో జరిగిన అతిపెద్ద సర్వే తమ ప్రభుత్వంలోనే జరిగిందని చెప్పుకొచ్చారు. ఈ డేటాతో సంక్షేమ పథకాలు సమర్థంగా అమలు చేసేందుకు వీలైవుతుందని వివరించారు. సర్వే నిర్వహణకు ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయని, కొందరు న్యాయస్థానాల్లో వ్యాజ్యాలు వేశారని గుర్తుచేశారు. అయినప్పటికీ మొక్కవోని సంకల్పంతో సర్వే పూర్తి చేశామన్నారు. బిహార్ కులగణనకు ఆరు నెలలు పట్టిందని, అందుకు అక్కడి ప్రభుత్వం రూ.500 కోట్లు ఖర్చు చేసిందన్నారు. కానీ.. తమ ప్రభుత్వం అతి తక్కువ ఖర్చుతో కేవలం 50 రోజుల్లో సర్వే పూర్తి చేసిందని స్పష్టం చేశారు. సర్వే ఇతర రాష్ట్రాలకూ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కులగణన తెలంగాణ చరిత్రలో ఓ సువర్ణాధ్యాయంగా నిలుస్తుందని కొనియాడారు. వైద్యారోగ్యశాఖ మంత్రి మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. కులగణనతో సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మా ట్లాడుతూ.. ఇలాంటి సర్వేలు దేశవ్యాప్తంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

### బీఆర్ఎస్ హయాంలో సర్వేకు.. సర్వేకు తేడా ఇదే..

బీఆర్ఎస్ హయాంలో ఒకరోజు చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే కంటే, తాజాగా కాంగ్రె స్ ప్రభుత్వం చేపట్టిన సర్వే హేతుబద్ధత ఉందని అధికారిక వర్గాలు అభిప్రాయపడు తున్నాయి. నాటి సర్వేకు ఎలాంటి ప్రమాణాలు లేవ ని, ఈ సర్వే పక్కా శాస్త్రీయతతో జరిగిందని వెల్లడిస్తున్నాయి. ఒక కుటుంబంలో భర్త, భార్య, కారు, బైక్, సామాజికవర్గం, ఇల్లు.. ఇలా ప్రతి అంశానికి ఒక కోడ్ కేటాయించడం సర్వే ప్రత్యేకత అని చెప్తున్నాయి.

# రేపు క్యాబినెట్, అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు

### కులగణన నివేదికపై కీలకమైన చర్చ

**హైదరాబాద్, ఫిబ్రవరి 2:** బీసీ డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన కులగణన నివేదికపై చర్చించేందుకు అసెంబ్లీలోని కమిటీ హాల్‌లో ఆదివారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానున్నది. అనంతరం ఇదేరోజు 11 గంటలకు అసెంబ్లీలో ప్రత్యే క సమావేశం జరుగ నున్నది. సభలో మంత్రులు కులాల వారీగా జాబితాను వెల్లడించే అవకాశం ఉంది. తర్వాత రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి, ఆ తీర్మానాన్ని కేంద్ర ప్రభు త్వానికి పంపించనున్నారు. మరోవైపు ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య న్యాయకమిషన్ సిద్ధం చేసిన నివేదికను సోమవారం కేబినెట్ సబ్ కమిటీకి అందిచనున్నది.

**పక్కా ప్రణాళికతో సర్వే..:** పక్కా ప్రణాళికతో పకడ్బందీగా కులగణన చేపట్టామని రాష్ట్ర ప్లానింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా పేర్కొన్నారు. సర్వేకు ముందే తాము ఇతర రాష్ట్రాల్లో చేపట్టిన సర్వేలను అధ్యయనం చేశామని వెల్లడిం చారు. తొలుత నాలుగు జిల్లాల్లో పైలె ట్ సర్వే నిర్వహించామని, ఆ తర్వాతే రాష్ట్రమంతటా నిర్వహించామని స్పష్టం చేశారు. మేధావులు, రాజకీయ పార్టీల నేతలు, కుల సంఘాల సభ్యులు, సామాజిక సంస్థల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయా లను పరిగణలోకి తీసుకున్నామని తెలిపారు. ఇలా 75 ప్రశ్నలతో సర్వే పత్రం తయారు చేశామని వెల్లడించారు. ఇలాంటి సర్వేను దేశంలో మరే ఇతర రాష్ట్రం చేపట్టలేదని తెలిపారు.

# అన్నంతపని చేసిన ట్రంప్

### కెనడా, మెక్సికోపై 25%, చైనాపై 10% సుంకాలు పెంపు.. కెనడా ప్రధాని కౌంటర్ అటాక్

### దిగుమతులపై 25శాతం టాక్స్ పెంచుతూ ఆదేశాలు



**వాషింగ్టన్, ఫిబ్రవరి 2:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంతపని చేశారు. కెనడా, మెక్సికో, చైనా దేశాలకు సంబంధించిన దిగుమతులపై సుంకాలు పెంచుతానని పదే పదే చెప్పిన ట్రంప్ ఆ దిశగా చర్యలు తీసుకున్నారు. కెనడా, మెక్సికో దిగుమతులపై 25శాతం, చైనాపై 10శాతం సుంకాలు పెంచుతూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ట్రంప్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. ఫెంటనిల్‌తో సహా తమ దేశ పౌరులను చంపే చట్టవిరుద్ధమైన, ప్రాణాతంతకమైన మాదక ద్రవ్యాల ముప్పు కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్పష్టం చేశారు. అందరు అమెరికన్లకు భద్రత కల్పించాల్సిన భాద్యత తనపై ఉందన్నారు. అక్రమవలసదారులు, మాదక ద్రవ్యాలు అమెరికా సరిహద్దుల్లోకి రాకుండా చేస్తానని ఎన్నికల ర్యాలీలో మాటిచ్చినట్టు ట్రంప్ గుర్తు చేశారు.

### కెనడా కౌంటర్ అటాక్

దిగుమతులపై సుంకాలను పెంచుతూ డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలకు కెనడా కౌంటర్ ఇచ్చింది. 106 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా దిగుమ తులపై సుంకాలను 25శాతం పెంచుతున్నట్టు కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో ప్రకటించారు. టారిఫ్‌ల పెంపును కెనడా కోరుకోలేదనీ.. అయినప్పటికీ అన్నింటికీ తాము సిద్ధంగా ఉన్నట్టు ట్రూడో పేర్కొన్నారు. అమెరికా ఆదేశా లపై మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ పార్డో స్పందిస్తూ.. సుంకాలను విధించడం ద్వారా సమస్యలను పరిష్కరించలేమన్నారు. ఏ సమస్య అయినా మాట్లాడు కోవడం ద్వారా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. మెక్సికో ప్రయోజనాల కోసం టారిఫ్, నాన్ టారిఫ్ చర్యలను అమలు చేయాల్సిందిగా ఆ దేశ ఆర్థిక కార్యదర్శిని ఆదేశించారు.

### డబ్ల్యూటీవోలో తేల్చుకుంటాం

అమెరికా 10 శాతం సుంకాలు విధించడాన్ని చైనా తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో)లో అమెరికా నిర్ణయాన్ని సవాలు చేయనున్నట్టు చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ ఆదివారం ప్రకటించిం ది. తమ దేశ ప్రయోజనాలు, హక్కులను కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

# సివంగుల దెబ్బ అదుర్స్



### వరుసగా రెండోసారి అండర్-19 టీ20 కప్ కైవసం

### 5 కోట్ల నజరానా ప్రకటించిన బీసీసీఐ

### టోర్నీ ఆసాంతం మెరిసిన తెలుగమ్మాయి

**కౌలాలంపూర్:** ప్రపంచ అండర్-19 మహిళల వరల్డ్‌కప్ ఫైనల్లో భారత అమ్మాయిలు 9 వికెట్ల తేడాతో సౌతాఫ్రికా అమ్మాయిల మీద విజయం సాధించి.. వరుసగా రెండోసారి ట్రోఫీని కైవసం చేసు కున్నారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సఫారీ అమ్మాయిలు భారత అమ్మాయిల బౌలింగ్ దెబ్బకు నిర్ణీత 20 ఓవర్లలో 82 పరుగులు మాత్రమే చేశారు. 83 పరుగుల స్వల్ప టార్గెట్‌తో బరిలోకి దిగిన భారత్ కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 11.2 ఓవర్లలోనే లక్ష్యం ఛేధించింది. టోర్నీ ఆసాంతం అత్యద్భుత ప్రదర్శన చేసిన త్రిషకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు దక్కాయి.

### మెరిసిన తెలంగాణ క్రీడాకారిణి



తెలంగాణ చిన్నది గొంగడి త్రిష మరోమారు ఆల్‌రౌండ్ ప్రదర్శనతో సత్తా చాటిం ది. బౌలింగ్‌లో 3 వికెట్లు తీసిన త్రిష, బ్యాటింగ్ 44లి సత్తా చాటింది. ఈ టోర్నీలో త్రిష 309 పరుగులు చేయడంతో పాటు 7 వికెట్లు కూడా తీసుకుంది. అండర్-19 వర ల్డ్ కప్ గెలిచిన మహళల జట్టుకు బీసీసీఐ రూ. 5 కోట్ల నజరానాను ప్రకటించింది.

# హైదరాబాద్ పబ్ కాల్పుల కేసులో బిగ్ ట్విస్ట్.. ఏకంగా 23 బులెట్లు



**హైదరాబాద్:** గచ్చిబౌలి ప్రిజం పబ్బు కాల్పుల కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. బత్తుల ప్రభాకర్ నుంచి మూడు తుపాకులను పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. బీహార్ గ్యాంగ్ నుంచి తుపాకులు కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ప్రిజం పబ్బులో పోలీసులపై నిన్న(శనివారం) కాల్పులు జరిపి ప్రభాకర్ తప్పించుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో సైబరాబాద్ సీసీఎస్ కానిస్టేబుల్ వెంకట్ రాంరెడి, ఇద్దరు బౌన్సర్లు గాయపడ్డారు. కానిస్టేబుల్ తోడలోకి బులెట్ దూసుకుపోయింది. గాయపడ్డ కానిస్టేబుల్‌ను స్థానిక కాంటినెంటల్ హస్పిటల్‌కు పోలీసులు తరలించారు. ఆస్పత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. స్పాట్‌లోనే ప్రభాకర్ నుంచి రెండు తుపాకులను, 23 బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మాదాపూర్ డీసీపీ వినీత్ కుమార్ మీడియాకు వెల్లడించారు. ప్రిజం పబ్‌కు తరుచూ బత్తుల ప్రభాకర్ వస్తున్నట్లు తెలిసిందని.. దీంతో అతడిని పట్టుకునేందుకు వెళ్లడంతో కాల్పులు జరిపాడని చెప్పారు. బీహార్ నుంచి బత్తుల ప్రభాకర్ తుపాకులు కొనుగోలు చేసినట్లు చెప్పారు. మూడు తుపాకులతో పాటు నిందితుడి నుంచి చోరీకి ఉపయోగించే పరికరాలు కూడా స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ప్రభాకర్‌పై ఎక్కడెక్కడ కేసులు ఉన్నాయనే దానిపై ఆరా తీస్తున్నామని చెప్పారు. గచ్చిబౌలిలోని ప్రభాకర్ గదిలో తనిఖీలు చేశామని.. ఆయన గదిలో మరొక తుపాకీ స్వాధీనం చేసుకున్నామని మాదాపూర్ డీసీపీ వినీత్ కుమార్ తెలిపారు. మల్టీ నేషనల్ కంపెనీలో పనిచేస్తున్న స్నేహితుడి రూమ్‌లో ప్రభాకర్ బస చేశారని చెప్పారు. వైజాగ్ జైల్లో తనతో పాటు ఉన్న ఖైదీని చంపేందుకు ప్రభాకర్ తుపాకులు కొనుగోలు చేశారని అన్నారు. జైల్లో తనను చిత్రహింసలు పెట్టినందుకు తోటి ఖైదీని చంపేందుకు కుట్ర పన్నారన్నారు. ప్రభాకర్‌ను విచారిస్తున్నామని ఈ విచారణలో మరిన్ని అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అన్నారు. ప్రభాకర్‌పై తెలుగు రాష్ట్రాల్లో 80 కేసులు ఉన్నాయని తెలిపారు. మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధిలో 16 కేసులు నమోదయ్యాయని చెప్పారు. 2023 నవంబర్ నుంచి ప్రభాకర్ తప్పించుకుని తిరుగుతున్నాడన్నారు. మొయినాబాద్ చోరీ కేసులో ప్రభాకర్ వేలిముద్రలను గుర్తించామని అన్నారు. ఆ డేటాతో సీసీ కెమెరాలను జల్లెడ పట్టినట్లు చెప్పారు. సీసీ కెమెరాలకు చిక్కకుండా మాస్కులు ధరిస్తూ ప్రభాకర్ పరారీ అవుతున్నాడని మాదాపూర్ డీసీపీ వినీత్ కుమార్ వెల్లడించారు.

# కాంగ్రెస్ 'ఈగల్' కమిటీలో వంశీచంద్

### 8 మంది సీనియర్ నేతలతో కమిటీ ఏర్పాటు చేసిన అధిష్ఠానం

### త్వరలో జరగబోయే ఎన్నికల పర్యవేక్షణ బాధ్యతలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** ఎన్నికల పర్యవేక్షణ కోసం కాంగ్రెస్ అధిష్ఠానం ఏర్పాటుచేసిన నాయకులు, నిపుణుల సాధికారత (ఎంపవర్డ్ యాక్షన్ గ్రూప్ ఆఫ్ లీడర్స్ అండ్ ఎక్స్‌పర్ట్స్-ఈగల్) కమిటీలో తెలంగాణ నుంచి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డికి స్థానం లభించింది.

# నా డివిజన్ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు





**బింగి జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్లు, సెక్రటరీలకు, పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం**

**కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**

వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 02 బోడుప్పల్ : ఆదివారం బింగి జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఒకటో డివిజన్ లోని ప్రతి కాలనీ ప్రెసిడెంట్స్ కు ,జనరల్ సెక్రటరీలకు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. వివిధ కాలనీ నుండి వచ్చిన 32 మంది కాలనీ ప్రెసిడెంట్స్, జనరల్ సెక్రటరీలు, వివిధ కాలనీల స్థానిక నాయకులు మరియు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ స్థానిక ప్రజలు మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ కి పెద్ద ఎత్తున గజమాలతో ఘనంగా సన్మానాలు చేయడం జరిగింది. జంగయ్య యాదవ్, మాట్లాడుతూ ఈ 5 సంవత్సరాల కాలంలో డివిజన్ ప్రజలు మరియు కాలనీవాసులు, వెన్నంటి ఉండి నాకు సంకరించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే రానున్న రోజుల్లో ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఇలాగే మీ అందరి ఆదరాభిమానాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెంగిచెర్ల మాజీ ఎంపిటిసి బింగి భాగ్యమ్మ, బింగి బ్రదర్స్, హమాలి సంఘం అధ్యక్షులు చిగుళ్ల శ్రీను, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమతా యాదవ్, రాసాల కుమార్ యాదవ్, బింగి యోగేష్ యాదవ్,లోకేష్, గొరిగే నరసింహ, వివిధ కాలనీల అధ్యక్షులు, బోడుప్పల్ ప్రజలు, పెద్దలు, శ్రేయోభిలాషులు, మహిళలు, యువకులు, మీడియా మిత్రులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమాన్ శంకుస్థాపనలో కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ డివిజన్ లోని న్యూ శాంతి నగర్ కాలనీ కమాన్(ముఖ ద్వారం) భూమి పూజ ఆదివారం జరిగింది.భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి విచ్చేశారు. కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీలవాసుల సమక్షంలో కమాన్ శంకుస్థాపన (భూమి పూజ ) వైభవంగా జరిగింది.న్యూ శాంతి నగర్ లోని శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయం ముఖధ్వరం నిర్మాణానికి 10లక్షల రూపాయలు విరాళం అందించిన బియ్య లింగయ్య కుటుంబ సభ్యులను కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో న్యూ శాంతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పబ్బతి వెంకటేష్, గౌరవ అధ్యక్షులు మన్నే సిద్ధి రాములు,జనరల్ సెక్రెటరీ బాదే ఆంజనేయులు, ఉపాధ్యక్షులు నడిపూడి భాస్కర్ మరియు కొండం రావేందర్ రెడ్డి, తన్నేరు కొండల్ రావు, ముఖ్య సలహాదారులు కావాలి శ్రీనివాస్, లింగంపల్లి రామకృష్ణ ,తుమ్మల దేవి రెడ్డి ,సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ బచ్చ నర్సింహా, ఆర్గనైజర్ సెక్రటరీ సంబరం శివ కుమార్, గువ్వల భరత్ కుమార్, అంబటి సందీప్, గాలేగోని అజయ్, కోశాధికారి చిన్నరాజు ప్రేమ్ కుమార్, పబ్బతి పుష్ప లత, చంద్ర కళ,మంజుల, వెంకట్ లక్ష్మి,మల్లమ్మ, రజితమ్మ, సోము బాలమణి,ఈగ ఆంజనేయులు,ఈగ రాజేష్, ప్రశాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.




## వన్ నేషన్ వన్ ఎలక్షన్ మాదిరిగా అన్ని ఏకీకృతం కావాలి, దేశం ఒక్కటి కావాలి

**మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు**

హైదరాబాద్, ఫిబ్రవరి 02: భిన్నత్వంలో ఏకత్వం మాదిరిగా భారతదేశ అభివృద్ధి కొరకు వన్ నేషన్, వన్ ఎలక్షన్ మాదిరిగా ఒకే జిఎస్టి,ఒకే ఆధార్ కార్డు ఇలా అన్ని ఏకీకృతం కావాలి, దేశం ఒక్కటి కావాలి అనే నినాదం తో మోడీ ముందుకు వెళ్తున్నారు ఆయన చేసే ప్రతీ పనీ సక్సెస్ అవుతున్నాయి అని మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు అన్నారు.ఓయూ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఆడిటోరియంలో విషన్- 2047 ప్రొఫెషనల్ ఫౌండేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం అధ్యక్షుడు హరి చరణ్ జనరల్ సెక్రటరీ పుట్ట పాండు రంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు,ఎంపీ డా.లక్ష్మణ్, కర్ణాటక సెంట్రల్ యూనివర్సిటీ వీసీ ప్రో. బట్టు సత్యనారాయణ, విజన్- 2047 ప్రొఫెషనల్ ఫౌండేషన్ అధ్యక్షుడు హరి చరణ్ జనరల్ సెక్రటరీ పాండు రంగయ్య హాజరయ్యారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కటీ కేవలం ప్రభుత్వం మీదనే ఆధారపడకుండా ఎన్ జి ఓ ద్వారా ముందుకు వెళ్లాలి అన్నారు.గత పది సంవత్సరాల నుండి 30 లక్షల కోట్ల డబ్బు మధ్యలో ఎలాంటి మధ్యవర్తులు లేకుండా పేద ప్రజల అకౌంట్ల లోకి డైరెక్టుగా డబ్బులు వెళ్లాయి. డిజిటల్ రంగంలో మన దేశము ఎంతో పురోగతి చెందిందని అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో మధ్యతరగతి ప్రజల కోసం ఇన్కమ్ టాక్స్ ఏడు లక్షల నుంచి 12 లక్షలకు పెంచడం జరిగింది. టాక్స్ ల రూపంలో ఏ విధంగా అయితే ఆదాయం సమకూర్చుకుంటున్నామో మనం ఏ రకంగా డబ్బు సంపాదించుకుంటున్నాము, ఆదాయాలను ఏ రకంగా సమకూర్చుకుంటున్నాము అనే దానిపై చర్చ. రాజకీయ పార్టీలు ఓట్ల కోసం ఉచితాలు ప్రకటించి గెలిచిన తరువాత వారు నిస్సాహయత చూపుతారు.విజన్- 2047 ప్రొఫెషనల్ ఫౌండేషన్ సభ్యులు రాజకీయాలకు అతీతంగా ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అడ్వైజర్ గౌతమ్ రావు, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ రాజేందర్, జాయింట్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ యాదవ్, సంస్థ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు అరవింద్ కుమార్, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రాపోలు రాములుకు నత్తి మైసయ్య ఘన సన్మానం

**అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఎదగాలి.**

**డాక్టర్ రాపోలు రాములు జీవితం నేటి యువతకు ఆదర్శం**

**అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య**



వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 02 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 311వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు,ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పంగా ప్రణయ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించారు. అనంతరం ప్రజాసేవలో రాపోలు రాములు డాక్టరేట్ పొందిన సందర్భంగా నత్తి మైసయ్య ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించి రాజ్యాంగాన్ని బహుకరించారు.అదేవిధంగా పంగా ప్రణయ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి ప్రజా సేవే పరమార్థంగా బోడుప్పల్ ప్రజా సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేసిన డాక్టర్ రాపోలు రాములు జీవితం నేటి యువతకు,బడుగు బలహీన వర్గాలకు ఆదర్శప్రాయం అని ఆయనను సత్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు.అనంతరం డాక్టర్ రాపోలు రాములు మాట్లాడుతూ తనకు డాక్టరేట్ రావడం మరింత బాధ్యతను పెంచిందని, ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవ చేస్తానని, ప్రతి ఒక్కరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తనను సన్మానించిన అంబేద్కర్ ఆశయ సాధన సంఘపు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీరాములు, చిలక భాస్కర్,నత్తి దర్శన్,మైస గళ్ళ జానజానీ, బండారి సాయి,బోడుప్పల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మైసగల శివ గరుగుల యాకయ్య,చిన్ని మిగల శ్రీకాంత్,ఎం.ఆర్.పి.ఎస్ సెక్రెటరీ దాన గళ్ళ సురేష్,ఏ రాజేష్,కొంపల్లి నరేష్, బెక్కం శివ, ఏసు రాజు,సవరపు బయన్న,జై భీమ్ అజయ్, ఫెడరేషన్ సభ్యులు,ఎమ్మార్పీఎస్ నాయకులు,ఆటో యూనియన్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## నిరంతర ప్రజా సేవకుడు దొంతిరి హరిశంకర్ రెడ్డి

**పీర్జాదిగూడ 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్, దొంతిరి హరిశంకర్ రెడ్డికి ఘన సన్మానం**

**ఐదు సంవత్సరాలు పూర్తి ఐనా సందర్భంగా సన్మానించిన విహారిక కాలనీ సి సెక్టార్ అసోషియేషన్ సభ్యులు**

వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 02 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ గా దొంతిరి హరిశంకర్ రెడ్డి 5 సంవత్సరాల పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా విహారిక కాలనీ సి సెక్టార్ అసోషియేషన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ,కార్యదర్శి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి దొంతిరి హరిశంకర్ రెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం,డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం ప్రజలందరికి అందుబాటు లో వుంటూ, డివిజన్ అభివృద్ధి కి కృషి చేసి, ఆత్మీయ సేవకుడు 25వ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలు చేయాలని పలువురు ఆకాంక్షించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ, 25వ డివిజన్ లోని కాలనీల ప్రజలకు సేవ చేసే అదృష్టం, నిరంతరం కాలనీ ప్రజలు అందుబాటులో ఉంటానని, భవిష్యత్తులో మీ వెంటే ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమం డివిజన్లోని సాయి హిల్స్,శ్రీ సాయి నగర్, విహారిక, క్రాంతి కాలనీల అధ్యక్షా,కార్యదర్శులు, కాలనీల వాసులు, పెద్దలు,మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజలకి ఇబ్బంది కలగకుండా చూసుకోండి సార్....

జూబ్లీహిల్స్ జనవరి 02( వాయిస్ టుడే ): రహమత్ నగర్ డివిజన్ కార్మిక నగర్ చౌరస్తా నుండి బోరబండ సైడ్ 3 పెద్దమ్మ నగర్ కాకతీయ వైన్స్ వరకు, రోడ్డుకు ఇరువైపులా ఫుట్పాత్ స్థలాన్ని కొంత రోడ్డు స్థలాన్ని ఆక్రమించి ఇంటి యజమానులు అక్రమంగా, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొనుటకు అనుమతి ఇచ్చి, వారి ఇండ్ల ముందు పెట్టుకున్నందుకు కిరాయిలు వసూలు చేస్తున్నారు. ఇలాంటి వ్యాపారస్తులు వలన రోడ్డుపై వెళ్లే వాహనదారులు, కాలినడకన వెళ్లేవారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అనేకసార్లు ప్రమాదాలు కూడా జరిగాయి. అక్రమంగా ఇండ్ల ముందు ఫుట్పాత్ స్థలం, రోడ్డు స్థలాన్ని ఆక్రమించి షాపులు నిర్మించి కిరాయిలకు ఇచ్చిన వారిపై ,మరియు వ్యాపారాలు చేసే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, అక్రమంగా నిర్మించిన దుకాణా లను తొలగించి రోడ్డు పై వెళ్లే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా, జిహెచ్ఎంసి అధికారులు ,పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకి అన్యాయం

హైదరాబాద్.. ఫిబ్రవరి 02( వాయిస్ టుడే ): టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారి ఆద్వర్యంలో కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రం పై వివక్ష చూపి నిధుల కేటాయింపు లో అన్యాయం చేసినందుకు నిరసనగాచేశారు..ఆదివారం రోజున ట్యాంక్ బ్యాండ్ వద్ద అంబెద్కర్ విగ్రహం దెగ్గర చెపట్టిన భారీ నిరసన కార్యక్రమంలో డాక్టర్ . సి. రోహిన్ రెడ్డి , ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, డి సి సి ప్రెసిడెంట్, ఎంపీలు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్ లతొ కలిసి పాల్గొన్న జిహెచ్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ బోరబండ కార్పొరేటర్ మొహమ్మద్ బాబా ఫసియుద్దిన్. రహేమాత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ధర్నాలోభారీ ఎత్తున పాల్గొన్నారు.

## సుబ్బరాజుపై చీటింగ్ కేసు నమోదు

**ఫోర్జరీ సంతకం చేసి నకిలీ పత్రాలు తయారుచేసిన కేసరి సుబ్బరాజు**



జూబ్లీహిల్స్ ఫిబ్రవరి 2 (వాయిస్ టుడే): బోరబండ పోలీస్ స్టేషన్లోని ఫిబ్రవరి 1వ తేదీన సంపంగి దుర్గయ్య ఫిర్యాదు ప్రకారం, కేసరి సుబ్బరాజు అనే వ్యక్తి తనను మోసం చేశాడని, సుబ్బరాజు తనకు తెలియకుండానే తన పేరును ఉపయోగించి తన సంతకాన్ని ఉపయోగించి దొంగ సంతకం చేశాడని, మోసపూరిత డాకుమెంట్స్ తయారు చేసి నోటరీ డీడ్‌లలో తన సంతకం పెట్టాడని, ఆ డీడ్‌లను ఉపయోగించి ఎన్ఎస్‌బి నగర్‌లోని క్వారీ స్థలం దగ్గర ఉన్న 60 చదరపు గజాల భూమిని తన వదిన కేసరి సుబ్బలక్ష్మికి రూ.9,40,000/-కి విక్రయించాడని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు పత్రాలు చూడకుండా అతనిపై ఎలా చేస్తారని బాధితురాలు ఆరోపించారు ... పోలీసులు కేసు విచారించి అతనిపై.. 338, 340(2), 318(2), 318(4) r/w 61 B.N.S. ఈ యొక్క సెక్షన్ల కింద ..నమోదు చేసి రిమాండ్ కి తరలించారు. గతంలో కూడా క్వారీ స్థలంలో కబ్జా చేయడానికి ప్రయత్నించాడని బోరబండ పిఎస్ లో కేసు నమోదు చేయడం జరిగింది.. ఇతనిపై మధుర నగర్ పిఎస్ లో కేసులు ఉన్నాయి.

# డివిజన్‌లో అపరిష్కృతంగా ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 2(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ లో స్థానిక సంస్థల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆదివారం నియోజకవర్గ పరిధిలోని మూసాపేట్ డివిజన్ లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని స్మశాన వాటికను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ప్రధానంగా హౌసింగ్ బోర్డ్ అధికారులు ఈ స్థలం తమదంటూ ప్రహరీ గోడ నిర్మించారు. అయితే దీనిపై స్థానికులు కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని రమేష్ వారికి హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక రాజీవ్ గాంధీ నగర్ లో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఓ చోట నాలా చాలా ఇరుకుగా ఉండి నీటి ప్రవాహానికి అడ్డంకి మారింది దీనిపై స్థానికులు రమేష్ కూ ఫిర్యాదు చేయడంతో వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా నాలాని



విస్తరించాల్సిందిగా సూచించారు. ఇక్కడ ఆయన స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు మరియు డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 7న జరుగుతున్న లక్ష డప్పులు వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శన విజయవంతం చేయాలి

### బీహెచ్ఈఎల్ తెలంగాణ షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 2 (వాయిస్ టుడే): ఈనెల 7న హైదరాబాద్ మహానగరంలో జరుగనున్న లక్ష డప్పులు వేల గొంతులు సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలని బీహెచ్ఈఎల్ తెలంగాణ షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాలుగా ఎస్సీ కులానికి చెందిన 59 ఉప కులాల అందరికీ సమాన న్యాయం జరగాలనే సంకల్పంతో అలుపెరుగని పోరాటం చేస్తున్నరని, ఇటీవల సుప్రీంకోర్టు సైతం సమానత్వం కోసం వర్గీకరణ చేసుకోవడం న్యాయ సమ్మతమే అని తీర్పు చెప్పడం హర్షనీయం అని అన్నారు. ఈ సందర్భంగా మాదిగ డప్పుల మహాప్రదర్శనకు లక్షలాదిగా మాదిగ ఉద్యోగులు సామాన్యులు, యువకులు భారీ ఎత్తున తరలివచ్చి, మాదిగ ఐక్యతను మాదిగ డప్పు వాయిద్య సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలనీ కోరారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి మన మహా సాంస్కృతిక ప్రదర్శనను చూసి తక్షణమే వర్గీకరణ ప్రకటన ప్రకటించాలని డిమాండ్ చేశారు.



## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రనికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ మహాధర్నాలో పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు

### రాష్ట్రానికి మొండిచేయి చూపిన కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేసిన టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- టీపీసీసీ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ నిరసన కార్యక్రమానికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజవర్గం నుండి కదలినా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై వివక్ష చూపి నిధుల కేటాయింపు లో అన్యాయం చేసినందుకు నిరసనగా ఆదివారం నాడు ట్యాంక్ బ్యాండ్ పై ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్,సీతక్క,రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి,గౌరవ ఎమ్మెల్యే లు,గౌరవ చైర్మన్లు,కార్పొరేటర్ నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,ప్రశాంత్ రెడ్డి,సేవాదళ్ వెంకటేష్,నూతలకంటి రాజు,గద్ద క్రాంతికిషోర్,నరేష్ ,బాలరాజు ,పూర్ణిమ ,సుజాత, లక్ష్మి,రాజశేఖర్,చందు నాయక్ ,జిత్తు,నక్క శివ,రఘు,డివిజన్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల యువకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## అజ్మీర్ దర్గాను సందర్శించిన జిఎంఆర్ యువసేన సభ్యులు

### ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తరపున అజ్మీర్ దర్గాలో చదర్ సమర్పణ

పటాన్ చెరు : ప్రపంచంలోని ముస్లింలందరూ అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రంగా భావించి అజ్మీర్ షరీఫ్ ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ ఉర్సు ఉత్సవాల్లో భాగంగా పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తరపున జిఎంఆర్ యువసేన సభ్యులు 'చాదర్' సమర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ యువసేన సభ్యులు సోహెల్, మసూద్, ఆదిల్, దిల్షాద్, ఇర్ఫాన్, వినయ్, సహిల్ తదితరులు పాల్గొన్నారు.



ఎర్రవెల్లిలోని తన నివాసంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ( కేసిఆర్)ని కుటుంబ సమేతంగా మర్యాద పూర్వకంగా కలిస, ఈ నెల 15వ తేదీన జరుగు తన కూతురు వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యుల దృశ్యం.

– ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## కార్వాన్‌లోని కుస్తీ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మాదిరి పృథ్వీరాజ్




వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : కార్వాన్‌లో 3వ శ్రీ శివ మార్కండేయ కేసరి రెస్టింగ్ ఛాంపియన్‌షిప్ - 2025లో బాల కేసరి ఫైనల్ కుస్తీలో విజయం సాధించిన వారికి పటాన్‌చెరు హనుమాన్ వ్యాయామశాల తరపున మాదిరి ప్రిథ్వీరాజ్ హాజరై ?10,000 నగదు బహుమతి అందజేశారు. మార్కండేయ మహర్షి జయంతి సందర్భంగా తెలంగాణ హిందూ యువసేన ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కార్వాన్ రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో 3వ శ్రీ శివ మార్కండేయ కేసరి రెస్టింగ్ ఛాంపియన్‌షిప్ - 2025 నిర్వహించబడింది. పటాన్‌చెరు బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ స్థానిక స్థాయి రెస్టింగ్ పోటీలో హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన రెస్టర్లు తమ ప్రతిభను ప్రదర్శించి, ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పోటీల అనంతరం నిర్వాహకులు మాదిరి ప్రిథ్వీరాజ్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే ఇలాంటి పోటీల ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. బాల కేసరి ఫైనల్ కుస్తీలో విజయం సాధించిన వారికి పటాన్‌చెరు హనుమాన్ వ్యాయామశాల తరపున ?10,000 నగదు బహుమతి అందజేశారు.

## సరస్వతీ దేవి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : వసంత పంచమి పురస్కరించుకొని బెంగాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత 25 సంవత్సరాలుగా స్థానిక బెంగాలీలు వసంత పంచమి పురస్కరించుకొని సరస్వతి దేవి పూజలు నిర్వహించడం ఆనవాయితిగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆర్ సి పురం మాజీ కార్పొరేటర్ అంజయ్య, దశరథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## వసంత పంచమి సందర్భంగా శ్రీ సరస్వతి పూజాలో పాల్గొన్న కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కళింగ అసోసియేషన్ సరస్వతి పూజా కమిటీ ఆధ్వర్యంలో పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్వహించిన శ్రీ సరస్వతి మాత పూజా కార్యక్రమంలో పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. కళింగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడు నిర్వహించే శ్రీ సరస్వతి మాత పూజా కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని కార్పొరేటర్ తెలియజేశారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ దైవ కార్యక్రమానికి తాను కార్పొరేటర్ గా సంపూర్ణ మద్దతు ఇస్తున్నానని కార్పొరేటర్ తెలియజేశారు.


## బాలానగర్‌లో ఓ వ్యక్తి అనుమాదాస్పదంగా సజీవదహనం



కూకట్‌పల్లి, ఫిబ్రవరి 2(వాయిస్ టుడే): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఓ ఇంట్లో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దామోదర సంజీవయ్య కాలనీలోని ఆదివారం తెల్లవారుజామున ఓ ఇంటిలో అగ్నిప్రమాదం సంభవించింది. ఆంధ్రప్రదేశ్ రాజమండ్రి ప్రాంతానికి చెందిన జలగం సాయి సత్య శ్రీనివాస్(32) ఇంటిలో మంటలు చెలరేగాయి. దీంతో కాలిన గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు ఆంధ్రప్రదేశ్ రాజమండ్రి ప్రాంతానికి చెందిన సత్య శ్రీనివాస్, భార్య, కుటుంబ సభ్యులు ఆంధ్ర ప్రదేశ్ లో ఉంటున్నారని తెలుస్తోంది. కాగా మృతుడు బాలానగర్ లోని దామోదర సంజీవయ్య కాలనీలో వంటరిగా ఉంటూ పటాన్ చేరు రుద్రారంలోని ఓ కెమికల్ పరిశ్రమలో పని చేస్తున్నట్లు సమాచారం. మృతుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడా, లేదా ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం వల్ల చెలరేగిన మంటలకు అగ్నికి ఆహుతయ్యాడా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆదర్శవంతంగా హైదర్ నగర్ డివిజన్‌ను తీర్చదిద్దేందుకు కృషి చేస్తా

### కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



కూకట్‌పల్లి, ఫిబ్రవరి 2(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోనీ ఆంబీర్ చెరువు వాకింగ్ ట్రాక్ సుందరీకరణ మరియు చెరువు లోకి ప్రగతి నగర్ డ్రైనేజీ నీరు వల్ల పేరుకుపోతున్న వ్యర్థాలను తొలగించేందుకు చేపట్టే పనులను జీహెచ్ఎంసి ఏఈ రాజీవ్, వాకర్స్ తో కలసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆంబీర్ చెరువు వాకింగ్ ట్రాక్ సుందరీకరణ, చెరువులోకి ప్రగతి నగర్ డ్రైనేజీ నీరుతో పేరుకుపోతున్న వ్యర్థాలను తొలగించాలని, జేసిబి రప్పించి తక్షణమే వ్యర్థాలను తొలగించినట్లు తెలిపారు. చెరువు వలన దోమల నివారణ కొరకు డ్రోన్ ను తెప్పించి చెరువులో మందు చెల్లించి, ఆయిల్ సీడ్ బాల్స్ ను వేసి, ప్రతి రెండు రోజులకు ఒకసారైనా ఫాగింగ్ జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. అలానే పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలను పనులు పూర్తి చేస్తామని నార్నె శ్రీనివాసరావు తెలిపారు. డివిజన్ లో ఎలాంటి సమస్య తలెత్తినా తన దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతూ తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, హైదర్ నగర్ డివిజన్ ను అగ్రకామిగా నిలుపుతానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రాజీవ్, నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేను మనములో ఒదగడమే జనవిజయం

## పల్లె ప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు



మధిర ఆర్సి, ఫిబ్రవరి 2 ( వాయిస్ టుడే ): నేను మనములో ఒదగడమే జనవిజయం అవుతుందని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సెమినార్ లో ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి రెండు రకాల విజయాలు సాధించాలన్నారు. వ్యక్తిగత విజయాలు, సమిష్టి విజయాలు ఉంటాయన్నారు. రెండింటినీ సమన్వయం చేసుకుంటూ సమాజాన్ని అత్యున్నతంగా మానవీకరించడం కోసం కలిసి శ్రమించే తత్వం అలవాటు చేసుకోవాలన్నారు. నేను అనే ఆత్మవిశ్వాసం, నేనే అనే అహంకారం రెండింటికీ చాలా తేడా ఉందన్నారు. నేనెవరికంటే తక్కువా కాదు అదే సందర్భంలో ఎవరికంటే ఎక్కువా కాదు అనేది ఆత్మవిశ్వాసం అవుతుందన్నారు. ఇతరుల ఎదుగుదలను ఓర్వలేకపోవడం, సమిష్టితత్వంకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడడం వంటివి నేనే అనే అహంకారతత్వంను పెంచుతుందన్నారు. మనిషి అసలైన వ్యక్తిత్వం వికాసం పొందడం సామ్యవాద వ్యవస్థలోనే సాధ్యమౌతుందన్నారు. సమిష్టి తత్వంను గుర్తించలేని ఆత్మవిశ్వాసంతో ప్రయోజనం కంటే ప్రమాదమే ఎక్కువ అన్నారు. వ్యక్తి కంటే వ్యవస్థ ఎపుడూ గొప్పదని గుర్తించాలన్నారు. నేను లు కలిస్తే మనం, మనం కలిస్తే జనం అవుతారని వ్యక్తులు సాధించేది ఏదైనా సమాజం కోసం అయినప్పుడే ఆ విజయానికి సార్థకత ఉంటుందన్నారు. ప్రతి విజయం జనవిజయమే కానీ నేటి సమాజంలో శ్రమకూ, మంచి ఆలోచనలకు తగిన విలువ ఉండడం లేదన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించే వ్యవస్థను నిర్మించుకున్నపుడే జనవిజయం వర్ధిల్లుతుందన్నారు. సిపిఎం జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, గుగులోత్ నరేష్, జొన్నలగడ్డ సునీత, పిల్లలమర్రి వెంకట అప్పారావు, చలమల హరికిషన్ రావు, కుక్కల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కుంభం ట్రస్ట్ ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె కుంభం కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరంను ప్రారంభించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనీల్ కుమార్ రెడ్డి,శ్రీరాం రెడ్డి పాల్గోన్నారు. - భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)

## భక్త రామదాసు మందిరాన్ని అభివృద్ధి చేస్తా

### హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం, ఫిబ్రవరి 2 ( వాయిస్ టుడే ): నేలకొండపల్లిలోని భక్తరామదాసు ధ్యానమందిరంలో జరిగిన భక్త రామదాసు జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భక్తరామదాసు రాముల వారి కోసం అనేక కష్టాలు పడి భద్రాచలంలో రామాలయం నిర్మించారు..అలాంటి భక్త రామదాసు మన ప్రాంతంలో పుట్టడం మన అదృష్టం.ప్రతి సంవత్సరం రామదాసు జన్మస్థలం నేలకొండపల్లిలో జయంతి ఉత్సవాలను నిర్వాహకులు అత్యంత ఘనంగా జరుపుతున్నారు.అతి త్వరలోనే ప్రభుత్వం తరుపున రూ. 2.65 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించి ధ్యాన మందిరం అభివృద్ధికి కావాల్సిన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇస్తున్నాను. ప్రతీ ఒక్కరూ గుర్తు పెట్టుకునేలా రామదాసు మందిరాన్ని అభివృద్ధి చేస్తాం

## ఆలయానికి ఆర్థిక సహాయం అందించిన ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం., ఫిబ్రవరి 2 ( వాయిస్ టుడే ) గోళ్లపాడులో స్వామివారి ప్రతిష్ఠ వేడుకకు.. 50 వేలు పంపిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి. ఆలయ కమిటీ బాధ్యులకు అందజేసిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖరలి తన వంతుగా రూ. 20 వేలు ఇచ్చిన కొప్పుల.గోళ్ళపాడు గ్రామంలో శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వే%శీ%కటేశ్వర స్వామి వారి ప్రతిష్ఠ మహోత్సవం ఈనెల మూడవ తేదీన నిర్వహించనుండగా.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి.. అపార దైవ భక్తితో, ఆధ్యాత్మిక చింతనతో రూ. 50 వేలు పంపారు. ఈ మేరకు.. కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ ఆలయ కమిటీ బాధ్యులకు ఆదివారం ఆ నగదును అందజేశారు. అలాగే.. తన వంతుగా రూ. 20 వేలను ఆ స్వామివారి సేవ కోసం అందజేసి.. తన భక్తి భావాన్ని చాటుకున్నారఈ సందర్భంగా.. కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ... ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఉన్నారని.. అయినప్పటికీ తన ద్వారా స్వామి వారి ప్రతిష్ఠ మహోత్సవం కోసం ఈ మేరకు నగదు పంపినట్లు తెలిపారు. ఆ దేవుడి కటాక్షం.. ప్రజలపై సదా ఉండాలని.. ఈ దైవకార్యం ఫలప్రదం కావాలని ఎంపీ ఆకాంక్షించినట్లు తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు, ప్రజలు ఖమ్మం ఎంపీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో..: మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మద్ది వీరారెడ్డి, కళ్లెం వెంకటరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు మక్కా శేఖర్ గౌడ్, మద్ది కిషోర్ రెడ్డి, పోలేపల్లి మాజీ సర్పంచ్ కూర్మా రావు, తనగంపాడు మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ శ్రీను, ఎం వెంకటాయపాలెం మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగా శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రామయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్, నాయకులు పాపా నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పంతులు నాయక్.. పలువురు కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలను అవమానించటమే ఐ బడ్జెట్ లక్ష్యం: బందెల వెంకయ్య

ఖమ్మం, ఫిబ్రవరి 2 ( వాయిస్ టుడే): దేశంలో ఉన్న వ్యవసాయ కూలీలను కించపరచడం కోసమే బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రినరేంద్ర మోడీ. ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ 2025బి26 శనివారం నాడు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో శ్రమ చేసే శ్రమజీవులకు ఉపాధి హామీ కూలీలకు అందని ద్రాక్ష పండుగ బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఈ బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా చేయటం వ్యవసాయ కూలీలకు అన్యాయం జరిగిందని సిపిఐ( ఎంఎల్ )మాస్ లైన్ అనుబంధ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య అన్నారు. బిజెపి ప్రభుత్వం మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన కూడా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం ఈ పథకాన్ని ఎత్తివేయడం కోసం కుటిల ప్రయత్నాలు చేస్తుందని అందుకే వ్యవసాయ కూలీలకు కేంద్ర బడ్జెట్లో 2025 -26 బడ్జెట్ కేటాయించ పోవటం ఉపాధి హామీ పథకం లో రద్దు చేయడం కోసమే అని అన్నారు. కరోనా సమయంలో ఎందరో వ్యవసాయ కార్మికులు మరణించిన వారికి సరైన వైద్యం కానీ, ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం కానీ చేయని బిజెపి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవసాయ కార్మికులను చిన్న చూపు చూస్తుందని ఇప్పటికైనా వ్యవసాయ కూలీలకు కేంద్రంలో న్యాయం జరిగే బడ్జెట్ ప్రవేశపెట్టాలని బందెల వెంకయ్య అన్నారు.

# న్యాయవాద సమస్యలు పరిష్కరిస్తా..

## త్వరలోనే నూతన లీగల్ సెల్ కమిటీ నియామకం

### పొన్నం అశోక్ గౌడ్



ఖమ్మం, ఫిబ్రవరి 2 ( వాయిస్ టుడే)ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాద సమస్యలే ప్రధాన ఎజెండాగా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కృషి చేస్తుందని , ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న న్యాయవాదుల చిరకాల ఆకాంక్ష న్యాయవాద రక్షణ చట్టం త్వరలో ఆమోదం పొందుతుందని, ప్రభుత్వం ద్వారా నియామకం కానున్న అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, వివిధ పోస్టులను స్థానిక మంత్రుల సహకారంతో త్వరలోనే భర్తీ చేస్తామని, న్యాయవాదులకు ప్రస్తుతం ఉన్న హెల్త్ ఇన్సూరెన్స్ రెండు లక్షల నుండి 5 లక్షల వరకు పెంచేందుకు కృషి చేస్తానని, ప్రస్తుతం తెలంగాణ బార్ కౌన్సిల్ ఇస్తున్న డెత్ బెన్ఫిట్ నాలుగు లక్షల నుండి 10 లక్షలకు పెంచేందుకు కృషి చేస్తామని, 41 సి ఆర్ పి సి సవరణలు తీసుకువచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని, అర్హులైన న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని, యువ న్యాయవాదులకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామన్నారు.గత ఆరు నెలల క్రితమే ఖమ్మం జిల్లాలో ఉన్న కాంగ్రెస్ లీగల్ సెల్ కమిటీ రద్దయిందని, త్వరలోనే భారీ ఎత్తున న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేసి కొత్త కమిటీని ప్రకటిస్తామన్నారు. న్యాయవాద సమస్యలే ప్రధాన ఎజెండాగా పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ పాత్రికేయ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్ధన్, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు, రావూరి నరసింహారావు , సీనియర్ న్యాయవాది బత్తుల బసవ పున్నయ్య, మాజీ బార్ అసోసియేషన్ సెక్రెటరీ మన్నెపల్లి బసవయ్య, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కండే వెంకటేశ్వర్లు, ట్రెజరర్ ఇజ్జగాని శ్రీనివాసరావు, లైబ్రరీ కార్యదర్శి గోపి , సీనియర్ న్యాయవాది గోవిందరావు, ఆవుల అనురాధ, వెంకట్ నారాయణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డోన్వాత్ వెంకీయ నాయక్, మోజెస్ క్రిస్టఫర్, పంబ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు



ఉప్పల్ సాయిబాబా కాలనీలో గల డ్రైనేజీ, తాగునీరు, రోడ్ల సమస్యలు పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంథముల పరమేశ్వర్ రెడ్డిని కలిసిన సాయిబాబా కాలనీ అధ్యక్షుడు అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేష్ సమక్షంలో కలిసిన పలువురు కాలనీ సభ్యులు తదితరుల దృశ్యం.

- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన శాసనసభ్యుడు గోవిందరావు



కూకట్‌పల్లి, ఫిబ్రవరి 2(వాయిస్ టుడే): ఆంధ్రప్రదేశ్‌లోని పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు తనయుడు డాక్టర్ మామిడి సాయి గణేష్ వివాహానికి ఫిబ్రవరి 16న జరిగే వివాహానికి విచ్చేయాలని ఆహ్వానం పలికిన పాతపట్నం నియోజవర్గం శాసన సభ్యులు మామిడి గోవిందరావును కోటి లింగాల నగేష్ తాడేల సరస్వతి నోవాటేల్ హెూటల్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.

## కె ఎం ఆర్ సురక్ష ఆసుపత్రి నీ ప్రారంభించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణం లోని స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన ఆసుపత్రి ని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్



రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యజమాన్యం కయితీ వెంకట్ రెడ్డి. మాట్లాడుతూ చిన్న పిల్లలకు భువనగిరిలో ఎన్నడూ లేని విధంగా అన్ని సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్చిత రెడ్డి. డాక్టర్పి. మేఘ,కయితీ మణికంత్ రెడ్డి అవైస్ చిస్తీ. గోంగూడి మహేందర్ రెడ్డి. ఎనబోయినా ఆంజనేయులు. చింతల క్రిష్టయ్య.పోతంశెట్టి వెంకటేశ్వర్లు. కూర వెంకటేష్. కైరంకొండ వెంకటేష్ తదితరులు పాల్గోన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేవారిలో ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులే అధికం

### ఆచార్య ఘంటా చక్రపాణి

ఖమ్మం, ఫిబ్రవరి 2 (వాయిస్ టుడే) : ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే వారిలో డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం లో చదువుకున్న విద్యార్థులే అధికంగా ఉంటున్నారని అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య ఘంటా చక్రపాణి అన్నారు.ఆదివారంనాడు ఖమ్మం ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల లో గల ప్రాంతీయ అధ్యయన కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఓపెన్ యూనివర్సిటీ లో చదువుకుంటున్న విద్యార్థులు,బోధిస్తున్న కౌన్సిలర్ల నుద్దేశించి మాట్లాడుతూ, తాను వైస్ ఛాన్సలర్ అయ్యాక మొదటి సారిగా ఖమ్మం అధ్యయన కేంద్రాన్ని సందర్శించడం సంతోషంగా ఉందన్నారు.రాష్ట్రంలో ఎక్కువ మంది చదువుకుంటున్న అధ్యయన కేంద్రాల్లో ఖమ్మం మూడవ అతిపెద్ద ప్రాంతీయ సెంటరని పేర్కొన్నారు.రెగ్యులర్ విశ్వవిద్యాలయాల్లో లేని అరుదైన కోర్సులు ఎం.ఎస్.సి సైకాలజీ లాంటివి ఓపెన్ యూనివర్సిటీ లో ఉన్నాయన్నారు.త్వరలో డిజిటల్ రిసోర్స్ సెంటర్,స్కిల్ డెవలప్మెంట్, ఒకేషనల్ కోర్సులు, డిఫెన్స్ స్టడీస్ ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఫీజు రాయితీలు కల్పించబోతున్నామని తెలిపారు.విద్యార్థులు ఇతరేతర సమస్యలుంటే హెల్ప్ లైన్ సెంటర్ ని సంప్రదించాలని కోరారు.అనంతరం విద్యార్థుల అవసరాలు, సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. యూనివర్సిటీ స్టూడెంట్ సర్వీస్ డైరెక్టర్ డా.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఓపెన్ లో యూ.జి కోర్సులు చదివిన వారికి రెగ్యులర్ పీ.జీ చేయాలనుకునే వారికి ప్రతిష్టాత్మక యూనివర్సిటీల ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వబోతున్నామని తెలిపారు.తొలుత అధ్యయన కేంద్ర కోఆర్డినేటర్ డా.బి.వీరన్న స్వాగతం పలికారు.అధ్యయన కేంద్ర నివేదికను ఆవిష్కరించారు.కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డా.సీతారాం,డా.లక్ష్మణరావు,డా.సర్వేశ్వరావు,డా.ఎం.వి.రమణ , రమేష్, తదితరులు పాల్గొన్నారు

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, 3 ఫిబ్రవరి 2025

# కేంద్ర బడ్జెట్‌లో దళితులకు తీవ్ర అన్యాయం

## నందిపాటి మనోహర్




ఖమ్మం, ఫిబ్రవరి 02 (వాయిస్ టుడే) : కేంద్ర ప్రభుత్వం తరుపున ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతా రామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ విమర్శించారు. ఆదివారం న స్థానిక నాయుడుపేట సెంటర్ లో కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన నిరసన సభలో మనోహర్ మాట్లాడుతూ పెరిగిననంత బడ్జెట్ సైజు దళితులకు వారి అభివృద్ధికి, సంక్షేమ పధకాలకు ఏమాత్రం పెరగలేదన్నారు. సామాజిక సాధికార అభివృద్ధికి నిధులు తక్కువగా కేటాయించిన ఘనత మనువాద మతోన్మాదులకు దక్కుతుందని ఆరోపించారు. ఎస్ సి కమీషన్ కి గతంలో 70.79 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం కేవలం 41 కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. మన రాష్ట్రంలో దళిత, గిరిజన బాధితులకు కోట్ల రూపాయలు బకాయిలు ఉందని, ఇప్పుడు ఈ బడ్జెట్ లో ఇంకా తక్కువ బడ్జెట్ కేటాయించడం కులదురంకార చర్య తప్ప మరోకటి కాదన్నారు. ఉన్నత చదువులు చదివే విధ్యార్థులకు గతంలో 212 కోట్లు కేటాయిస్తే ఇప్పుడు 202 కోట్లు మాత్రమే కేటాయించారు. మన రాష్ట్రంలో లక్షల మంది విద్యార్థులకు స్కాలర్షిప్ లు రాక, పెరిగిన దరలకు అనుగుణంగా స్కాలర్షిప్ లు పెంచక చదువులు మానేసి ఉద్యోగాలు రాక ఇతర పనులు చూసుకుంటున్నారు. ఈ పాపం పాలకులది తప్ప మరోకరిది కాదని వారు దుయ్యబట్టారు. దేశంలో దళితులపై దుర్మార్గమైన దారుణమైన కులదురంకార దాడులు చేస్తున్నారని, కులవివక్ష విలయతాండవం చేస్తుందని, కులాంతర వివాహాలు చేసుకుంటే చంపేస్తున్నారని ఈ స్థితి ఎదురించే శక్తి రావాలంటే దేశంలో సామాజిక న్యాయం జరగాలని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై అన్ని రాజకీయ పార్టీలు మాట్లాడుతున్నాయి. గతంలో 52 వేల కోట్లు కేటాయిస్తే ఇప్పుడు 46 వేల కోట్లకు తగ్గించారు. ఈ దుర్మార్గాన్ని తీవ్రంగా కెవిపిఎస్ ఖండిస్తుందని తెలిపారు.

మోడీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీ అధికారంలోకి వచ్చాక సబ్ ప్లాన్ చట్టం ఏర్పాటుకు ఈ పదేళ్లు నుండి అమలు చెయ్యకపోవడం దుర్మార్గమైన దారుణమైన కులదురంకార చర్య. ఈ చర్యను సంఘం వ్యతిరేకిస్తుంది. ఈ చర్యకు వ్యతిరేకంగా దళితులను కదిలించి ఐక్య ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ పోరాటంలో దళితులు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఆరెంపుల ఉప్పలయ్య, పగిడిపల్లి వెంకట్రావు, ఐద్వా జిల్లా నాయకురాలు నందిపాటి పావని, వెలుతూరి రామనాథం, మునగాల నాగయ్య, కత్తి మూర్తి రావు, పాత కోటి జీవన్, కష్టాల సతీష్, కష్టాల సునీల్, సంగం మహేష్, పాత కోటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## నవ తెలంగాణ ఫోరం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 02: నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం ఆదివారం నాడు నగరంలోని కరిమాబాబాద్ లో జరిగిన సమావేశం లో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్, రాష్ట్ర సలహాదారులు తోట బాబన్న గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గడల రమేష్ ల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులుగా గై సతీష్, ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, కోశాధికారి దీకొండ సాయిరామ్, జిల్లా ముఖ్య సలహాదారులు గా ఊరుగొండ అశోక్, బండారి మహేందర్, బైల గోపి, ఉపాధ్యక్షులు గా పోరండ్ల సంపత్, ఆడెపు స్వప్న, వేల్పుల ప్రభాకర్, సహాయ కార్యదర్శిలు చెన్నూరి మహేష్, రచ్చ శ్రీధర్, బత్తిని సదానందం, మహిళా కార్యదర్శి గా గద్దె రమ,, ప్రచార కార్యదర్శులు గా నీలం రాజు, చిమ్మని ప్రసాద్, సహాయ కోశాధికారి గా నామిని శివరామ్ ప్రసాద్, మండల అశోక్, కార్యవర్గ సభ్యులు ఎండి సాదిక్, కలకోట్ల వంశీ, ఆడెపు వెంకటేష్, రాగి వేణుగోపాల్, కనుకుంట్ల శ్రీకాంత్, అంకం సంపత్, ఎండి నవాబ్, ఎండి సలార్, జక్కుల మోహన్, సునీల్, జగ్గ ట్వింకిల్, విల్లందుల శివప్రసాద్ లను ఈ కమిటీలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడ్డ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లాలోని దివ్యాంగులకు ఏ సమస్యలు వచ్చినా వారికి అందరూ అండగా ఉండి సహాయ సహకారాలు అందించాలని తెలపడం జరిగింది. అనంతరం నూతన కమిటీ సభ్యులు రాష్ట్ర అధ్యక్షుడి కీ తమ కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## ఘనంగా శ్రీ సాయి పరపతి సంఘం 14వ వార్షికోత్సవం



వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 02 : నగరం లో శివనగర్ శ్రీ సాయి పరపతి సంఘం 14,వ వార్షికోత్సవం ఏడవ మహాసభను ఆ సంఘం సభ్యులు అండమాన్ నికోబార్ దీవులలో నిర్వహించడం జరిగింది. సంఘంలో మొత్తం సభ్యులు 114 మంది కాగా ఈ టూర్ కు 90 మంది సభ్యులు వెళ్లడం జరిగింది. సంఘం 7,వ మహాసభ ను అండమాన్ రాజధాని పోర్టు బ్లేయర్లో సంఘం అధ్యక్షులు శ్రీరాం రాజేష్ అధ్యక్షతన నిర్వహించరు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బత్తుల నవీన్ కుమార్ సంఘం యొక్క రెండు సంవత్సరాల ఆదాయ- వ్యయములను సభ్యుల ముందు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సంఘ అధ్యక్షులు శ్రీరాం రాజేష్ మాట్లాడుతూ సంఘం స్థాపించి 14 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా సంఘ అభివృద్ధికి సహకరించిన సభ్యులందరికీ కూడా పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ సభ్యుల యొక్క సహకారాలు ఇదేవిధంగా ముందు రోజులలో కూడా ఉండాలని కోరారు. సంఘం యొక్క గత ఏడు మహాసభలను మనం వివిధ ప్రాంతాలలో నిర్వహించడం జరిగిందనీ,ఇకముందు కూడా సభ్యులందరి సహకారంతో సంఘమును అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలియజేశారు, చనిపోయిన సంఘ సభ్యులకు 20వేల రూపాయల నుండి 25వేల రూపాయలకు పెంచి ఇవ్వడం జరుగుతుంది అని అయన తెలియజేశారు. ఈ సమావేశంనకు ముఖ్యఅతిథిగా బుదారపు భాస్కర్ , అతిథిగా గోపాల విజయ్ కుమార్, కోశాధికారి కే బి రాజేందర్, ,ఆర్గనైజర్ వడ్డేపల్లి రఘునాథ్, ఆడేపు సాంబమూర్తి,,కుడికాల సుధాకర్, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలి

### కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి

తొర్రూరు, ఫిబ్రవరి 2 వాయిస్ టుడే : ప్రజా సేవే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, తొర్రూరు మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య,కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ల జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి కేక్ కట్ చేసి శాలువలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం సేవలందించే నాయకులకు గుర్తింపు తానంతట అదే వస్తుందని,ప్రజల్లో ఉండే కాంగ్రెస్ నాయకులకు పార్టీ ఉత్తమ నాయకత్వాన్ని అందిస్తుందన్నారు.రాబోయే రోజుల్లో కష్టపడ్డ నాయకులకు మంచి స్థానం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,కొడకండ్ల మండల అధ్యక్షుడు సురేష్ నాయక్,ఎఎంసి డైరెక్టర్ అచ్చిరెడ్డి,తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్ నాయక్,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్ రెడ్డి, ధర్మారపు మహేందర్,దొంగరి శంకర్, గంజి ప్రసాద్ రెడ్డి, వెంకన్న యాదవ్,భాస్కర్ రెడ్డి,వెన్నెం సోమిరెడ్డి,కిషన్ యాదవ్,వెంకట్ రెడ్డి,ఇమ్మడి శ్రీనివాస్,రామ్మోహన్ రెడ్డి,ముద్ధసాని సురేష్, వినోద్ కుమార్,గిరిధర్, కుమార్ యాదవ్,వెలుగు మహేశ్వరి,చిదిరాల రవి, అనిత, సహదేవ్,బుచ్చి రాములు, రమేష్ నాయక్, మేఘ్య నాయక్, వెంకన్న, మహంకాళి సురేందర్,వెంకన్న,యాకయ్య,వెంకట సాయిలు, సతీష్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## రంగాసాయిపేటలో బొడ్రాయి బోనాల పండుగ

### - ఘనంగా బొడ్రాయి మొదటి సంవత్సర వేడుకలు

వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 02: వరంగల్ నగరం లోని 42,వ డివిజన్ రంగసాయి పేట సీతారాముల దేవస్థానం వద్ద గత సంవత్సర%శీ% ప్రతిష్టాపించిన బొడ్రాయి వార్షికోత్సవ పండుగ రెండవ రోజు బోనాల కార్యక్రమములో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఉదయం నుండి రాత్రి వరకు తమ బోనాల ను అమ్మవారి కీ సమర్పించుకున్నరు. కొల్లూరు యోగానంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆదివారం మొదట బొడ్రాయి మూర్తులకు శ్రీ సాయి నగర్ కాలనీ వాసులు, తెలంగాణ కాలనీవాసులు, రామాలయ ప్రాంత ప్రజలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. కార్యక్రమాల్లో భాగంగా మధ్యాహ్నం దుపకుంట కు చెందిన బైండ్ల కులస్తులు బొడ్రాయి ముందు బలి ధారణ కోసం పట్నం వేసి పూజలు నిర్వహించి అనంతరం మారపాక శ్రీను బృందం ఆలపించిన అమ్మవారి కథలు, భక్తిశ్రద్ధలతో భక్తులు తిలకించారు. అనంతరం కార్యక్రమం లో పోతురాజు కుమారస్వామి మేకపోతుకు కు గావు పెట్టి అమ్మవారి కీ సమర్పించి భక్తులకు రక్త తిలకం దిద్ది ఆశీర్వదించారు. బొడ్రాయి కీ గౌడ కులస్తులు బుక్క శీను, సుమన్ కల్లు ఘటం అందించారు. సంప్రదాయం ప్రకారం కుమ్మరి కులస్తులు అవునూరి సుధాకర్, రవి, కుమార్ మొదటి బోనాము ను బొడ్రాయి దేవతలకు సమర్పించి గ్రామ ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నారు .కురుమ కులస్తులు నంద రాము, పరమేష్, గొంగళ్ళు తో రాగా , సగర కులస్తులు సోమ అనిల్, మనోహర్, సత్యం,లు కార్యక్రమ నిర్వహకులు జిలకర శ్రీను, ఎలమకంటి రాంచందర్, అన్ని వర్గాల ప్రజలు భారీగా కార్యక్రమం లో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు అమ్మవారికి భక్తి, శ్రేద్దలతో తమ బోనాల ను సమర్పించి గ్రామ దేవత లను దర్శనం చేసుకున్నారు. రెండు రోజుల కార్యక్రమాలు రామాలయ భజన మండలి రిషి నందా ట్రస్ట్ కొల్లూరి యోగానంద్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కనుల పండుగ నిర్వహించారు. ఈ రెండు రోజుల కార్యక్రమాలకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గొల్ల కురుమలు అన్ని రంగాలలో ముందుండాలి

### పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు భూసాని వెంకన్న

### జిఎంపిఎస్ డైరీ ఆవిష్కరణ

తొర్రూరు, ఫిబ్రవరి 2 వాయిస్ టుడే : రాజకీయ ఆర్థిక రంగాలతో పాటు అన్ని రంగాలలో గొల్ల కురుమలు ముందుండాలని పశు వైద్య, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు భూసాని వెంకన్న, గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ అన్నారు. ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని జిఎంపిఎస్ కార్యాలయంలో 2025 జిఎంపిఎస్ నూతన డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్ల కురుమలు ఐక్యత లోపం వల్లనే రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గొల్ల కురుమలు అన్ని రంగాలలో ముందుండేలా కృషి చేస్తూ రాజకీయ పదవులను దక్కించుకునేందుకు గొల్ల కురుమలు ఐక్యతగా సమిష్టి కృషి చేయాలని అన్నారు. గొర్రెలు మేకల పెంపకం దారుల సమస్యల కోసం రాష్ట్రంలో అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక సంఘం గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం సంఘం అని అన్నారు. గొల్ల కురుమ యువత ఇప్పటికైనా స్పందించి అన్ని రంగాలలో ముందుండేందుకు ఐక్యతతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రైవేట్ హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వల్లపు అశోక్, జిఎంపిఎస్ నాయకులు కొమ్మనబోయిన యాకయ్య, సర్వి నాగరాజు, భూసాని యశ్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణపై మహా వివక్ష

### రాజకీయ వాంచతో అంకెల గారడీ

### సిపిఐ నేత బాగం

### సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



ఖమ్మం, ఫిబ్రవరి 2 (వాయిస్ టుడే): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణపై మహా వివక్ష ప్రదర్శించారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. రాజకీయ వాంచతోనే బిజెపి దాని మిత్రపక్షాలు ఏలుబడిలో ఉన్న రాష్ట్రాలకు పెద్దపీట వేశారని భారతదేశ చరిత్రలో ఇంతటి రాజకీయ వివక్ష -ప్రదర్శించిన బడ్జెట్ మరొకటి లేదని ఆయన అభివర్ణించారు. కేంద్ర బడ్జెట్ను నిరసిస్తూ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బైపాస్ రోడ్డులో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సిపిఐ కార్యాలయం నుండి ప్రదర్శనగా వెళ్లి బైపాస్ రోడ్డులో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణకు కనీసం ఒక ప్రాజెక్టు కూడా కేటాయించకపోగా కనీస ప్రతిపాదన చేయలేదని ఆయన తెలిపారు. కేవలం సంపన్న వర్గాలకు మాత్రమే మేలు చేసే ఈ బడ్జెట్ను సిపిఐ పూర్తిగా -వ్యతిరేకిస్తుందని హేమంతరావు తెలిపారు. భారతదేశ రైతాంగం కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో చారిత్రాత్మక -పోరాటం వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరను కల్పించాలని చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం రైతాంగ డిమాండ్లను పూర్తిగా విస్మరించిందన్నారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోతుంటే దానిని పట్టించుకోక పోగా కార్పొరేట్ శక్తులకు మేలు చేసేవిధంగా బడ్జెట్లో అంకెలను పొందుపర్చారని ఆయన తెలిపారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ భవిష్యత్తులో దేశాన్ని రుణ భారత్గా మార్చే ప్రమాదం ఉందని సుమారు 13.65 -లక్షల కోట్ల రూపాయల లోటును ఎలా భర్తీ చేస్తారని ఆయన ప్రశ్నించారు. విద్యా, వైద్య రంగాలను విస్మరించారని ధరల నియంత్రణపై ఊసెత్తలేదని బడ్జెట్లో అంకెలు చూస్తుంటే మోడీ సర్కార్ కార్పొరేట్లు, సంపన్నుల చేతుల్లో బంధీగా మారిందని అవగతమవుతుందని ఈ బడ్జెట్ను వ్యతిరేకించి భవిష్యత్తు పోరాటాలకు సిద్దం కావాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, ప్రజా సంఘాల నాయకులు గాదె లక్ష్మి నారాయణ, తాటి నిర్మల, ఇటికాల -రామకృష్ణ, ఎస్కె సైదా తదితరులు పాల్గొన్నారు.



## ఆయుర్వేదిక్ ఆసుపత్రిని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని రైల్వే స్టేషన్ ఎదురుగా డాక్టర్ ఖాన్ ఆయుష్మాన్ ఆయుర్వేదిక్ ఆస్పత్రిని, అలాగే అనంతరం ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ డెమోస్టిక్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభీంచారు.



## విజయ సాయి సెంట్రల్ హై స్కూల్ అనివర్సరీ డే సంబరాల్లో సిఐ ఏ నిరంజన్ రెడ్డి

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి2: జగిత్యాల్ జిల్లా మెటుపల్లి పట్టణంలోనీ విజయ సాయి సెంట్రల్ హై స్కూల్ అనివర్సరీ డే సంబరాలు హై స్కూల్ కరెస్పాండెంట్ పుల్ల ప్రదీప్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐ నిరంజన్ రెడ్డి ఎంఈఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు. అనంతరం సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.............................. ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల పెద్దల పట్ల గౌరవంగా మేథులాలనీ విద్యలో నైపుణ్యం సాధించి ఉన్నత స్థానాలు చేరాలని దురదృష్ట అలవాట్లులోను కావద్దని ఉన్నత స్థానాలకు చేరి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఎంఈఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ...... ప్రతి ఒక్క విద్యార్థి విద్యలో నైపుణ్యత చెంది ఉన్నత స్థానాలకు చేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ కరెస్పాండెంట్ పుల్ల ప్రదీప్ గౌడ్,డైరెక్టర్ శ్రీరామ్ భూపాల్ గౌడ్,ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా వాడవాడలో పోచమ్మ తల్లికి నైవేద్యాలు చేసిన భక్తులు

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి2: జగిత్యాల్ జిల్లా మెటుపల్లి పట్టణంలోని పోచమ్మ తల్లికి భక్తుల చలి బోనాల,నైవేద్య సమర్పణ చేసి పోచమ్మ తల్లి దేవాలయంలో భక్తుల భక్తిశ్రద్ధలతో చలి బోనాల సమర్పణ ఘనంగా జరిగింది. తెల్లవారుజాములో సుమారు నాలుగు గంటల నుండి నుంచే తల్లులు,వారి పిల్లలు,కుటుంబ సభ్యులతో కలిసి భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు పెళ్లిళ్లు,ఇంట్లో శుభకార్యాలు పూర్తయ్యాక తమ మొక్కులు చెల్లించేందుకు ప్రత్యేకంగా ఈ దేవాలయానికి వస్తారు. పోచమ్మ తల్లి వద్ద సంవత్సరానికి ఒకసారి పోచమ్మ తల్లి వద్ద వారి సాంప్రదాయపరంగా అనుకున్న కోరికలు తీరుతాయని భక్తులు ఎన్ని పనులున్నా పనులు వదిలేసుకొని భక్తి శ్రద్ధతో దర్శనం చేసుకుంటారు.

## బొమ్మకల్‌లో యువకుడి దారుణ హత్య



కరీంనగర్ నేరవార్తలు: కరీంనగర్ రూరల్ మండలంలో ఓ యువకుడు హత్యకు గురయ్యాడు. సీఐ ప్రదీప్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... బొమ్మకల్‌కు చెందిన బెజ్జంకి ఎల్లయ్య కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఆయనకు మహేష్(20)తోపాటు కూతురు ఉంది. కొడుకు ఇంటర్మీడియట్ మధ్యలోనే ఆపేశాడు. మహేష్, కాల్వ సతీష్ మధ్య రెండు నెలల కిందట ఓ మహిళ విషయంలో వివాదం తలెత్తింది. దీనిపై పెద్ద మనుషుల మధ్య ఒప్పందం కూడా జరిగింది. ఆదివారం రాత్రి వారిద్దరు మరో వ్యక్తి (మధ్యవర్తి)తో కలిసి బొమ్మకల్ గ్రామంలోని కెనాల్ సమీపంలో మద్యం తాగేందుకు వెళ్లారు. అక్కడ వారిద్దరి మధ్య గొడవ జరిగింది. కోపంలో సతీష్ బీరు సీసాతో మహేష్ తలపై కొట్టి, గొంతు కోశాడు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. మూడో వ్యక్తి పోలీసులకు ఫోన్ చేసి.. అక్కడ జరిగిన విషయం చెప్పాడు. కరీంనగర్ రూరల్ ఏఎస్పీ శుభం ప్రకాష్, రూరల్ సీఐ ప్రదీప్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# జాతరను తలపించిన రంగశాయిపేట..

### ఘనంగా బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

### పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు

### జగిత్యాల సీనియర్ సివిల్ జడ్జి కంచ ప్రసాద్



వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 02: నగరంలోని 42వ డివిజన్ పరిధిలోని రంగశాయిపేటలో ఆదివారం బొడ్రాయి బోనాలు ఘనంగా నిర్వహించారు. నెప్రూ కూడలి బొడ్రాయి వద్ద మరియు రామాలయం బొడ్రాయి లకు మొదటి వార్షికోత్సవంలో భాగంగా సాంప్రదాయం ప్రకారం శాలివాహనులు తమ తొలి బోనాన్ని గ్రామ దేవతలకు సమర్పించారు. డోలు వాయిద్యాల నడుమ భక్తులు పెద్ద సంఖ్యలో బోనాలను ఎత్తుకొని బొడ్రాయి వద్దకు చేరుకున్నారు. అనంతరం బోనాలను అమ్మవారికి సమర్పించి తమ ప్రాంతాన్ని చల్లంగా చూడాలని గ్రామ దేవతలను వేడుకున్నారు. కళాకారుల డప్పు చప్పుళ్ల మధ్య శివసత్తులు పూణకాలతో ప్రాంగణమంతా మార్మోగింది. భక్తులు తన్మయంతో పులకించిపోయారు. ఊరంతా ఒకేసారి బోనాల పండుగను చేసుకోవడంతో ప్రాంతమంతా జన జాతరను తలపించింది. మహిళలు ఉదయం నుండి రాత్రి వరకు బోనాలను సమర్పించారు. బొడ్రాయి ప్రతిష్టాపనకు సహకరించిన దాతలను ఈ సందర్భంగా ఆర్ వై ఎఫ్ సభ్యులు శాలువా, మెమొంటో తో సత్కరించారు. ఈ వేడుకల్లో బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని గ్రామ దేవతలను దర్శించుకున్నారు. రంగశాయిపేట ప్రాంతం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో జగిత్యాల సీనియర్ సిటిజన్ కంచె ప్రసాద్, ఎస్సై చెట్ల శ్రవణ్ కుమార్, కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్, పోషాల పద్మ స్వామి, ఉత్సవ కమిటీ కన్వీనర్లు కేడల జనార్ధన్, కొల్లూరి యోగానంద్, గుండు పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, చందా మనోహర్, శేర్ల అనిల్ కుమార్, గాదె వేణుగోపాల్, శంకేశి రాజేష్, మునుకుంట్ల శ్యామ్,బిజెపి జిల్లా నాయకులు కర్నె రవీందర్, తాళ్లపల్లి అర్జున్ గౌడ్, బక్కి రంజిత్, ఆరె కార్తీక్, శ్రీరామోజు మోహన చారి, దూడ పరమేష్, కుసుమ కేదారి, మండల నరసింహారాములు, గ్రామ పెద్దలు, ఆర్ వై ఎఫ్ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఎమ్మెల్సీ నామపత్రాల స్వీకరణ

నల్గొండ కలెక్టరేట్: వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి నేటి నుంచి ఈ నెల 10 వరకు నల్గొండ కలెక్టరేట్‌లో నామపత్రాలను స్వీకరించనున్నారు. ఈ స్థానానికి సంబంధించిన ప్రకటన అధికారికంగా సోమవారం వెలువడనుంది. కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించనున్నారు. 12 జిల్లాలు, 191 మండలాలు ఈ స్థానం పరిధిలోకి రానుండగా పోటీ చేసే వారు నల్గొండలోనే నామపత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. శని, ఆది వారాలు మినహా మిగతా రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామపత్రాలు స్వీకరిస్తారు. జనరల్ కేటగిరి అభ్యర్థులు రూ.10 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు నామినేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పూర్తి చేసింది. కలెక్టరేట్ ఆవరణలో దాదాపు 30 మంది ఉన్నతాధికారులు, సిబ్బంది సేవల్ని దీనికోసం వినియోగించనున్నారు. నామపత్రాలతో పాటు ఇతర సూచనలందించేందుకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నారు. నామపత్రాల పరిశీలన, ఉపసంహరణ వరకు అంచెలంచెలుగా చేపట్టే ప్రక్రియపై అధికారులకు కలెక్టర్ తగు సూచనలు అందించారు. అభ్యర్థులు ప్రచారం సహా వాహన అనుమతులను ఎక్కడికక్కడే ఏఆర్‌వోల వద్ద తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

### తుది జాబితా సిద్ధం

పోలింగ్‌కు సంబంధించి ఓటరు తుది జాబితాను సిద్ధం చేస్తున్నారు. గతేడాది డిసెంబరు 31 నాటికి ముసాయిదాను విడుదల చేయగా.. జనవరి 31వరకు కొత్త ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం అవకాశమిచ్చింది. దీంతో ఉపాధ్యాయ స్థానానికి ఓటర్ల సంఖ్య పెరగనుంది. ఇప్పటివరకు 24,905 మంది ఓటు హక్కు పొందారు. కొత్తగా సుమారు మరో ఏడు వందల మంది దరఖాస్తు చేసుకోవడంతో పరిశీలన చేస్తున్నారు. 10లోపు తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు.

## విద్యుదాఘాతంతో మహిళ..



అడ్డాకుల : విద్యుదాఘాతానికి గురై మహిళ మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం.. మండలంలోని కాటవరం గ్రామానికి చెందిన శిరీష(32) రాజు దంపతులు జీవనోపాధికి హైదరాబాద్ వెళ్లారు. సాయంత్రం వారు ఉంటున్న మూడో అంతస్తులో చిన్నారులు ఆడుకుంటుండగా అనుకోకుండా వారి చెప్పు విద్యుత్తు తీగలపై పడింది. శిరీష ఆ చెప్పును తన చేతితో తీసేందుకు ప్రయత్నిస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఆదివారం శవపరీక్షల అనంతరం మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. మృతురాలికి భర్త, కుమార్తె, కుమారుడు ఉన్నారు.



## విరిసిన చిరునవ్వులు

### సత్ఫలితాలిచ్చిన 'ఆపరేషన్ స్మైల్'.. 453 మంది బాలలకు విముక్తి

సంగారెడ్డి టౌన్, సిద్దిపేట, మెదక్, వికారాబాద్, నర్సాపూర్: ఆపరేషన్ స్మైల్.. బాల కార్మికుల నిర్మూలనకు చేపట్టిన ప్రతిష్మాత్మక కార్యక్రమం. పిల్లల హక్కుల పరిరక్షణకు ఏడేళ్ల కిందట ప్రారంభించగా.. ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపింది. ఉమ్మడి మెదక్, వికారాబాద్ జిల్లాల్లో బాలల పరిరక్షణ విభాగం, పోలీస్, కార్మికశాఖ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జనవరి 1 నుంచి 31 వరకు ఆపరేషన్ స్మైల్ కొనసాగగా, నాలుగు జిల్లాల్లో 453 మందికి విముక్తి కలిగింది. పలువురిపై కేసులు సైతం నమోదయ్యాయి.

### తనిఖీలు చేపట్టి..

సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్, వికారాబాద్ జిల్లాల్లో బడిబాట పట్టాల్సిన పిల్లలు పనులకు వెళ్తున్నారు. వీరి దుర్భర జీవితం నుంచి విముక్తి కల్పించేందుకే ప్రభుత్వం ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతి విదితమే. మరోవైపు ఆపరేషన్ ముస్కాన్ సైతం చేపడుతున్నారు. ఆరు నెలల వ్యవధిలో ఈ రెండింటిని నిర్వహిస్తున్నారు. సంబంధిత అధికారులు బృందాలుగా ఏర్పడి కార్యాచరణతో ముందుకు సాగారు. తనిఖీలు చేపట్టి.. భిక్షాటన చేసే వారు, అనాథ, బాల కార్మికులు, బడి బయటి పిల్లలను, చెత్త సేకరించే, మతి స్థిమితం లేనివారిని గుర్తించారు.

### కౌన్సిలింగ్..

గుర్తించిన పిల్లలను చేరదీసి చేరదీసి, వారికి పునరావాసం రక్షణ కల్పించడానికి మండల స్థాయిల్లో వివిధ శాఖల అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మరోవైపు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి మార్పు తీసుకొచ్చారు. తద్వారా కొందరు పిల్లలను ఇక పనికి పంపించమని స్పష్టంచేశారు. బాల కార్మికులను సమీపంలోని పాఠశాలల్లో చేర్పించారు. దీన్ని పర్యవేక్షించేందుకు డివిజన్, జిల్లా స్థాయిల్లో కలెక్టర్ సమక్షంలో మూడు నెలలకోసారి నిర్వహించాలని నిర్ణయించారు. మెదక్ జిల్లాలో గుర్తించిన వారిని శివ్వంపేటలోని బేతని అనాథశ్రమానికి తరలించారు.

# రోజంతా ఉత్కంఠే!



## భారాస, కాంగ్రెస్ నాయకుల అరెస్టులతో వేడెక్కిన రాజకీయం

సత్తుపల్లి, వేంసూరు: సత్తుపల్లిలో ఆదివారం కాంగ్రెస్, భారాస నాయకుల అరెస్టులు హైడ్రామాను తలపించాయి. అధికార, ప్రతిపక్ష నాయకుల ముందస్తు అరెస్టులు, ఆందోళనలతో వాతావరణం వేడెక్కింది. రోజంతా ఉత్కంఠ నెలకొంది. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది.

ఇటీవల సత్తుపల్లి పురపాలక తాజా మాజీ పాలకవర్గ అభినందన సభలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ.. 'నియోజకవర్గంలో 'డీ' ట్యాక్స్ వసూళ్లు మొదలయ్యాయని' వ్యాఖ్యలు చేశారు. ఇవి రాజకీయ దుమారం లేపాయి. భారాస హయాంలోనే అవినీతి జరిగిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ నాయకులు అన్ని మండలాల్లో శనివారం విలేకర్ల సమావేశాల్లో దుమ్మెత్తిపోశారు. ఆదివారం అంబేడ్కర్ విగ్రహం వద్ద చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, శాంతిభద్రతల దృష్ట్యా ఇరు వర్గాలను ముందస్తు అరెస్ట్ చేయాలని పోలీసులు నిర్ణయించారు. ఏసీపీ రఘు, సీఐ కిరణ్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బలగాల్ని మోహరించారు. తెల్లవారుజామునే భారాస నాయకులు శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, వీరపనేని బాబీ, దొడ్డా శంకరరావు, అద్దంకి అనీల్, మల్లూరు అంకంరాజు, నడ్డి ఆనంద్ తదితరులను అరెస్ట్ చేసి సత్తుపల్లి స్టేషన్‌కు తరలించారు. అక్కడినుంచి వేంసూరు స్టేషన్‌కు తీసుకెళ్లారు.

### స్టేషన్‌కు మట్టా దయానంద్

భారాస నాయకుల అరెస్ట్ తర్వాత కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, చల్లగుళ్ల నరసింహారావు, దోమ ఆనంద్‌బాబు, చలసాని సాంబశివరావు, శివవేణు, మానుకోట ప్రసాద్‌లతోపాటు పలువురిని పోలీసులు సత్తుపల్లి స్టేషన్‌కు తీసుకొచ్చారు. దీంతో స్టేషన్ ఎదుట ఆ పార్టీ నాయకులు బైఠాయించారు. సండ్రను అరెస్ట్ చేయాలని నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకుడు డా.మట్టా దయానంద్ స్టేషన్‌కు వచ్చి.. తమ నాయకులను ఎందుకు అరెస్ట్ చేశారని సీఐని ప్రశ్నించారు.

### వేంసూరులో భారాస ఆందోళన

మరోపక్క అరెస్టులను నిరసిస్తూ వేంసూరు స్టేషన్ ఆవరణలో భారాస నాయకులు నినాదాలు చేశారు. రెండు మండలాల నాయకులు, కార్యకర్తలు 200మంది దాకా స్టేషనుకు వచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కూడా నిరసనలో పాల్గొన్నారు. ఆయన వచ్చినప్పుడు 'జై తెలంగాణా, జై సండ్ర, కేసీఆర్' అంటూ నినాదాలు చేశారు. మధ్యాహ్నం తర్వాత సాధారణ పూచీకత్తుపై నాయకులను విడుదల చేశారు. పార్టీ వేంసూరు మండలాధ్యక్షుడు పాలా వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, రాంబాబు తదితరులు ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సండ్ర విలేకర్లతో మాట్లాడారు.